జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 289 విశాఖపట్నం శుక్రవారం 16 జూన్2023 8 పేజీలు వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.




# కమలం పాలి'ట్రిక్స్'

## వైసిపికి దూరంగా టిడిపికి దగ్గరగా...

## కమలనాధుల వ్యూహం..

అమరావతి, రాష్ట్ర రాజకీయాల్లో బీజేపీ రగల్చిన వేడి రగులుతూనే ఉంది. రాష్ట్ర ప్రభుత్వంపై ఈనెల 10న బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, 11న కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన విమర్శలు, ఆ తరువాత సీఎం జగన్ ఈనెల 12న వాటిని బహిరంగంగా ఖండించిన నేపథ్యంలో మంత్రులు కూడా బీజేపీ తీరుపై విరుచుకుపడ్డారు. సీఎం జగన్, మంత్రుల కామెంట్లపై బీజేపీ నేతలు వరుస మీడియా సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నా రు. అయితే, ఈ అనూహ్య పరిణామాలకుగల కారణాలపై రాజకీయ విశ్లేషణలు పెద్దఎత్తున జరుగు తున్నాయి. ఈ క్రమంలోనే బీజేపీ అసలు ఎందుకలా వ్యవహరించిందన్న దానిపై పెద్దఎత్తున చర్చ జరుగు తోంది. ఒక వైపు నిధులు వరద పారిస్తూనే మరోవైపు అవినీతి అంటూ చేసిన విమర్శలపై చర్చ ప్రారంభ మైంది. దీనిపై అధికార పార్టీ నేతలు ఇప్పుడిప్పుడే ఒక అవగాహనకు వస్తున్నారు. ముచ్చటగా మూడో సారి కేంద్రంలో అధికారం చేజిక్కించుకోవడ మే లక్ష్యంగా బీజేపీ అడుగులు వేస్తోందని, ఆ క్రమం లోనే సీఎం జగన్‌ను బీజేపీతో కలిసి రావాలని కోరిన మీదట ఆయన ససేమిరా అనడంతో పాత మిత్రులపై దృష్టి సారించారని వైపీసీ నేతలు చెబుతున్నారు. అందులో భాగంగానే గతంలో ఎన్డీయే భాగస్వాములుగా ఉన్న పార్టీలందరికీ ఆహ్వానాలు పంపారని, ఆ క్రమంలోనే చంద్రబాబుకు కూడా ఆహ్వానం అంది నట్లు వారు చెబుతున్నారు. అయితే, అది కేవలం తెలంగాణ వరకే అనుకున్నప్పటికీ, ఇరు రాష్ట్రాల్లో అయితేనే జతకడదామని అని తెదేపా అధినేత చంద్రబాబు మెలికపెట్టడం వల్లే బీజేపీ నిర్ణయం తీసుకుని ఉండవచ్చున్నది వైసీపీ నేతలు భావిస్తు న్నారు. అయితే, ఇది తమకు కలిసొచ్చే అంశంగానే వారు చెప్పుకోవడం విశేషం.

**పాత మిత్రులతో మళ్లి దోస్తానా?**

దక్షిణాది రాష్ట్రాల్లో అన్నా డీఎంకే మాత్రమే ప్రస్తుతం బీజేపీకి మద్దతుగా ఉంది. ఆ పార్టీ తమిళనా డులో నాయకత్వ సమస్యతో కొట్టు–మిట్టాడుతోంది. త్వరలో అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగను న్నాయి. పార్లమెంట్ ఎన్నికల ముందు జరిగే ఈ 5 రాష్ట్రాల ఎన్నికలు కీలకంగా మారనున్నాయి. ఇదే సమయంలో ముందస్తుగానే మద్దతుదారులను కూడ గట్టాలని బీజేపీ నాయకత్వం నిర్ణయించింది. మాజీ మిత్రులను కలుపుకొనేందుకు పావులు కదిపింది. జేడీఎస్ ముందుకు వచ్చింది. శివసేన చీలి కవర్గం బీజేపీతోనే ఉంది. శిరోమణి అకాలీదళ్‌తోనూ చర్చలు జరిగే అవకాశం ఉంది. ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో తెలంగాణ ఉంది. అక్కడ పొత్తులు అవసరమని గుర్తించింది. ఇందుకు టీ–డీపీ అధినేతతో చర్చలు చేసింది. తెలం గాణ వరకు తొలుత టీ–డీపీతో పొత్తుకు ప్రతిపాదించింది. పొత్తు అనేది ఉంటే రెండు రాష్ట్రాల్లోనూ ఉండాలని చంద్రబాబు తేల్చి చెప్పారని ప్రచారం జరుగుతోంది. ఏపీలో వైసీపీ పలు సందర్భాల్లో కేంద్రానికి మద్దతుగా నిలిచింది. వైసీపీని ఎన్డీఏలోకి రావాలని బీజేపీ నాయకత్వం ఆహ్వానించింది. అందుకు సీఎం జగన్ సున్నితంగా తిరస్కరించి అవసరమైన సమ యంలో మద్దతుగా నిలుస్తామని హామీ ఇచ్చినట్లు– ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణకే టీ–డీపీతో పొత్తుకు పరిమితం కావాలని భావించిన బీజేపీ, ఇప్పుడు ఏపీకి పొత్తు విస్తరించక తప్పని పరిస్థితి. కానీ, ఈ పొత్తు టీ–డీపీ ద్వారా బీజేపీకి ప్రయోజనం కలిగిస్తుంది. కానీ, టీ–డీపీకి మాత్రం కాదనే అభిప్రా యం ఉంది. బీజేపీ నెరవేర్చని హామీల సమయంలో ఇప్పుడు టీ–డీపీ పొత్తు పెట్టు–కుంటే లాభమా? నష్టమా అనే చర్చ మొదలైంది. బీజేపీ అవసరానికి అనుగుణంగా రాజకీయాలు చేస్తున్న దంటూ ప్రజల్లో జరుగుతున్న వ్యతిరేక చర్చ టీ–డీపీపైన ప్రభావం పడే అవకాశం కనిపిస్తోంది.

# జియో టవర్లను వర్చువల్‌గా ప్రారంభించిన జగన్

తాడేపల్లి: రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు 4జీ సేవలు, ఒకేసారి 100 జియో టవర్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. దీని ద్వారా 209 మారుమూల గ్రామాలకు సేవలు అందనున్నాయి. అల్లూరు సీతారామరాజు జిల్లాలో 85 టవర్లు, పార్వతీపురం మన్యం జిల్లాలో 10 టవర్లు, అన్నమయ్య జిల్లాలో 3 టవర్లు, వైయస్సార్ జిల్లాలో 2 టవర్లను సీఎం ప్రారంభించారు. టవర్లను ఏర్పాటు చేసిన రిలయన్స్ జియో సంస్థ.. భవిష్యత్తులో 5జీ సేవలను అప్‌గ్రేడ్ చేయనుంది. కొత్తగా ప్రారంభించిన సెల్‌టవర్ల వల్ల మారుమూల ప్రాంతాలనుంచి ఆయా జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ప్రజలు నేరుగా ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గన్నారు. ఆయా ప్రాంతాల్లోని గిరిజనులతో సీఎం జగన్ ఇంటరాక్ట్ అయ్యారు. ఈ ప్రాజెక్టు కింద కొత్తగా 2,704 ప్రాంతాల్లో టవర్ల ఏర్పాటు చేయనున్నారు. దీనికోసం ఇప్పటికే




2,363 చోట్ల స్థలాలు ప్రభుత్వం అప్పగించింది. డిసెంబర్ నాటికి అన్ని ప్రాంతాల్లో టవర్లు ఏర్పాటుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.

# ఏపీ సలహాదారుల పదవీ కాలం పొడిగింపు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి సీఎం వైఎస్ జగన్ గుడ్ న్యూస్ చెప్పారని తెలుస్తోంది. సజ్జల సహా నలుగురు సలహాదారుల పదవీకాలాన్ని మరికొంత కాలం పొడిగించాలని నిర్ణయించినట్లు సమాచారం. సజ్జలతో పాటు జీవీడీ కృష్ణమోహన్, అజయ్ కల్లాం, శామ్యూల్ రాష్ట్ర ప్రభుత్వానికి సలహాదారులుగా ఉన్నారు. వీరిని ముందుగా మూడేళ్ల పదవీకాలంలో నియమించింది. ఆ తర్వాత అందరకీ ఒకే పదవీకాలం ఉండాలంటూ రెండేళ్లకు కుదించింది. అయితే, ఇప్పటికే రెండుసార్లు పదవీకాలాన్ని పొడిగించిన ప్రభుత్వం మూడోసారి కూడా వారికి ఎక్స్టెన్షన్ ఇవ్వాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.



## తీరం తాకిన బిపర్‌జాయ్..

గుజరాత్: బిపర్‌జాయ్ తుఫాను గుజరాత్ తీరాన్ని తాకింది. కచ్ తీర ప్రాంతంలోని కోట్ లఖ్‌పత్ సమీపంలో తుఫాన్ తీరాన్ని తాకినట్లు భారత వాతావరణ శాఖ ( ఐఎండీ) వెల్లడించింది. దీని ప్రభావంతో గుజరాత్‌లోని తీర ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ తుఫాను తీరం దాటేందుకు దాదాపు 6 గంటల సమయం పడుతుందని ఐఎండీ వెల్లడించింది. అర్ధరాత్రి 11:30 గంటల సమయంలో తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేసింది. ప్రస్తుతం గంటకు 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయని.. తీరం దాటే సమయానికి 120 నుంచి 130 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. దీని కారణంగా కచ్, పోర్‌బందర్, రాజ్‌కోట్, మోర్బీ, జునాగఢ్, సౌరాష్ట్ర, ఉత్తర గుజరాత్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

# టిడిపి అధికారంలోకి వస్తే.. కుప్పంలో ప్రతి ఎకరాకు నీళ్లు: బహిరంగ సభలో చంద్రబాబు



కుప్పం: వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ అధినేత చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. హంద్రీనీవా పూర్తి చేసి నీళ్లిచ్చే బాధ్యత టీడీపీదేనని ఆయన స్పష్టం చేశారు. పేదలను ధనికుల్ని చేసే బాధ్యత తీసుకుంటానని పునరుద్ఘాటించారు. కుప్పం నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తామని వాగ్దానం చేశారు. కుప్పానికి తొలిసారిగా ఇజ్రాయెల్ టెక్నాలజీ తీసుకువచ్చానని, ఇక్కడ ఆధునిక పద్దతుల్లో వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు. "అభివృద్ధికి మారుపేరు తెలుగు దేశం పార్టీ. సైకిల్ ముందు చక్రం సంక్షేమం.. వెనుక చక్రం అభివృద్ధికి గుర్తు. రెండు చక్రాలు నడిస్తేనే అభివృద్ధి పథంలో సాగుతాం. భవిష్యత్తులో ఎలక్ట్రిక్ సైకిల్‌తో టీడీపీ జోరు పెంచుతాం. అభివృద్ధి, సంక్షేమానికి తోడుగా మరిన్ని కార్యక్రమాలు చేపడుతాం" అని చంద్రబాబు అన్నారు.

**ఏపీని దోచేస్తున్నారు..**

ఏపీని దోచేస్తున్నారని ధ్వజమెత్తారు. 2019 నుంచే విధ్వంసం మొదలైందని దుయ్యబట్టారు. వైసీపీ పాలనలో పరిపాలన పడకేసిందని, పది రూపాయలు ఇచ్చి రూ.100 దోచేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్, ఆర్టీసీ, గ్యాస్ ధరలు భారీగా పెంచారని తెలిపారు. వైసీపీ నేతలు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కూడా లేదని, ఇసుక, మద్యం, గనుల దోపిడీ, భూ కబ్జాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల ఆస్తులను కొల్లగొడుతున్నారని, ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుప్పం గ్రానైట్‌ను కొల్లగిడితే టీడీపీ అడ్డుకుందని చంద్రబాబు గుర్తుచేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష్యం లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజల ఆదరణ జీవితంలో ఎప్పుడూ మరిచిపోలేనని చెప్పారు. మళ్లీ జన్మ ఉంటే మీ సేవకుడిగానే పుడతానని ప్రకటించారు. టీడీపీని 9 సార్లు గెలిపించిన ఘనత కుప్పానికే దక్కిందన్నారు. గతంలో ఇంటింటికీ 2 ఆవులు ఇస్తానన్న హామీ నెరవేర్చానని, ఇంటింటా పాల ఉత్పత్తి పెరిగి ఆదాయం సమకూరిందని చంద్రబాబు తెలిపారు.


మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.

రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683

## జన భాగి దారి కార్యక్రమం



ఏర్పేడు ప్రజా పాలన ప్రతినిధి: మేర్లపాక అంగనవాడి కేంద్రంలో జన భాగి దారి కార్యక్రమం. ఈ కార్యక్రమంలో బాల్య దశలోని పిల్లలు వారి యొక్క మానసిక స్థితి, శారీరక ఆరోగ్యము పై అవగాహనను ప్రతి తల్లులకు రేణిగుంట సిడిపిఓ ఏ .కృష్ణ మంజరి జన భాగీ దారి కార్యక్రమం తో అవగాహన కల్పించారు . పిల్లల యొక్క పెరుగుదల ,వారి యొక్క అభివృద్ధి దశలవారీగా మరియు వ్యక్తిత్వ వికాసం గురించి తల్లులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించారు.. అంగన్వాడీ టీచర్ ఎన్ .లావణ్య, సూపర్వైజర్ రత్నమ్మ, హెల్త్ ఏఎన్ఎం సుజాత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భూమి పూజ శ్రీకారం..



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 15 (ప్రజా పాలన ప్రతినిధి) రొంపిచర్ల మండలంలోని సంతగుడిపాడు గ్రామంలో పల్లకి అంజనా రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నుంచి 15 కుటుంబాలు వైసీపీలోకి సాదర స్వాగతం పలికారు. అదేవిధంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ కొరకు 25 లక్షల రూపాయలతో గురువారం ఎస్సీ కాలనీ వాసులు చిరుకాల కోరికను నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఈ రోజు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి భూమి పూజ చేశారు, అనంతరం ఓణీల బహుకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారికు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజనా రెడ్డి గారు, శ్రీనివాస్ రెడ్డి , వృద్ధుల సుబ్బారెడ్డి, పిల్లి ఓబుల్ రెడ్డి , రవీంద్ర , తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయికి మించి విద్యా బోధన: చీరాల ఎమ్మెల్యే బలరామ్



చీరాల, జూన్ 15, ప్రజాపాలన : ప్రభుత్వ పాఠశాలల్లోనూ కార్పొరేట్ స్థాయికి మించి, విద్యాబోధన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని, చీరాల ఎమ్మెల్యే బలరామ్ అన్నారు. చీరాల మున్సిపల్ పరిధిలో కె.జి.ఎం.గర్ల్స్ హైస్కూల్లో, చీరాల నియోజకవర్గం పరిధిలో పదవ తరగతి విద్యార్థులలో, ప్రథమ స్థానం సాధించిన పందిళ్ళపల్లి, ద్వితీయ స్థానంలో కేజీఎమ్ గర్ల్ హైస్కూల్, తృతీయ స్థానం లో నిలిచిన ఈపూరుపాలెం గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులకు జరిగిన, జగనన్న ఆణిముత్యాలు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో, ముఖ్యఅతిథిగా చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో కూడా కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్న ఘనత, కేవలం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం.శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, మామిడాల రాములు, బత్తుల అనిల్, కంపా అరుణ్, మల్లెల లలిత రాజశేఖర్, షేక్ కబీర్, మల్లి రామకృష్ణ, డాక్టర్ తాడివలస దేవరాజు, మున్సిపల్ డి.ఇ. ఐసయ్య, కంపా.అరుణ్, బత్తుల అనిల్, పేరాల హైస్కూల్ హెచ్ఎం సాల్మన్‌రాజు, ఉమెన్స్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మధు, పందిళ్ళపల్లి ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, చీరా ల కేజీ ఎం.గర్ల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, ఈపూరుపాలెం గర్ల్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ హనూర, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీలో అత్యుత్తమ ఇంజినీరింగ్ కళాశాలగా, సెయింట్ ఆన్స్ కు ప్రతిష్టాత్మక అవార్డు

చీరాల, జూన్ 15, ప్రజాపాలన : ఏపీలో అత్యుత్తమ ఇంజినీరింగ్ కళాశాలగా,సెయింట్ ఆన్స్ కు అత్యంత ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. ఆసియా, పసిఫిక్ ప్రాంతంలో విద్య, సాంకేతిక పరిజ్ఞానంలో, ఔన్నత్యాన్ని గుర్తించి,ప్రోత్సహిస్తున్న ప్రముఖ సంస్థ, ఆసియా పసిఫిక్ ఎడ్యుకే షన్ అండ్ టెక్నాలజీ (ఏపీఈటీఏ), ఆంధ్రప్రదేశ్ లో అత్యుత్తమ ఇంజినీరింగ్ కళాశాలగా, సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీని గుర్తించి,అత్యంత ప్రతిష్టాత్మక అవార్డు తో సత్కరించిందని, తెలియజేసేందుకు గర్వంగా ఉందని, కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు లు హర్షం వ్యక్తం చేశారు. ఉన్నత విద్యలో ఫ్యూచర్ టెక్నాలజీ-నూతన విద్యావిధానం(ఎన్ఈపీ) దృక్ప థం' అనే అంశంపై,నిర్వహించిన సదస్సులో,సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ రావు ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమానికి గోవా ప్రభు త్వ విద్యాశాఖ కార్యదర్శి సర్ప్రీత్ సింగ్ గిల్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, సూర్యదత్త గ్రూప్ ఆఫ్ ఇన్స్టి ట్యూషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు,చైర్మన్ డాక్టర్ సంజయ్ బి.పుణె, కీలక ఉపన్యాసం చేశారు.ఎడ్యుకేషన్ పోస్ట్ చేసిన మూల్యాంకనం ప్రకారం వివి ధ విద్యా ప్రమాణాలలో, వారి కృషికి విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు శిఖరాగ్ర సదస్సు లో అవార్డులు ప్రదానం చేయబడ్డాయన్నారు.

# టిడ్కో ఇల్లు విషయంలో జరిగిన అవినీతిపై ప్రతి అధికారి సమాధనం చెప్పాలి: మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : ఈనెల 16వ తేదీన గుడివాడ మండలం మల్లయ్యపాలెంలో జరిగే టిట్కో గృహాల ప్రారంభోత్సవంలో 1600 మంది ఇల్లు ఎందుకు తొలగించారో సమాధనం చెప్పాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్‌రెడ్డిని ప్రశ్నించాలని మీకు నేను అండగా నిలబడతాని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో అయన మాట్లాడుతూ టిడ్కో ఇల్లు నిర్మణం ఏవిధంగా జరిగిందో ఇప్పటి పేటియం బ్యాచ్‌ను పోషిస్తున్న కొడాలి నానికి తెలుసాని ప్రశ్నించారు. ఈ ఇల్లు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మనసపుత్రిక అని, కేంద్రం అనాడు ప్రధాన మంత్రి అవాజన యోజన పథకం ద్వార రాష్ట్ర వ్యాప్తంగా 12లక్షల మందికి జిల్లా కమిటిని ఏర్పాటు చేసి అందులో 4షరతులతో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. కారులేని, సొంత స్థలాం, ఇన్‌టాక్స్‌లేని వారు, హౌసింగ్ లేని అర్బన్ ఏరియ వారిని ఎంపిక చేయడానికి అధికారలు ఎంపిక చేయడం జరిగిందన్నారు. చదువులేని కొడాలికి టిడ్కో ఇల్లు షీల్ వాల్డ్ టెక్నలజితో నిర్మించడం జరిగిందన్న విషయం తెలుసాని ప్రశ్నించారు. కానీ నేడు సొల్లు కవుర్లు చెప్పే నాని 1600 మందిని ఎలా తప్పించారన్నారు. చంద్రబాబు అలోచనలతో ఇచ్చిన ఇల్లు నేడు జగన్‌మెహనరెడ్డి తను సొంతంగా నిర్మించి ఇంచినట్లు చెప్పాడం సిగులేదన్నారు. గత 4సం॥లుగా టిడ్కో ఇల్లు మోహం చూడని కొడాలి 4నెల నుండి చేస్తున్న హడవుడి అంత ఇంత కాదన్నారు. నేడు పంపిణి చేయునన్న ఇల్లు అసంపూర్తిగా ఉన్న ఇల్లు పంపిణి చేస్తే ప్రజలు ఇబ్బందులు అంత ఇంత కాదన్నారు. త్రాగునీరు లేదు, డ్రైనేజీ పూర్తి కాలేదు, కరంటు పూర్తిస్థాయిలో లేవు, ఇలా ఎన్నో ఉన్న ఇల్లు ఇచ్చి ప్రజలను మళ్ళి మోసం చేయలని చూస్తునరన్నారు. ఏది ఏమైన లబ్ధిదారులకు ఇల్లు పంపిణికి మేము స్వాగతిస్తున్నమన్నారు. అయితే అందులో 1600 మందిని నేడు పేటియం బ్యాచ్ కొడాలితో కలసి అధికారలు తప్ప చేస్తున్నరని, రేపు మా పార్టీ అధికారంలోకి వస్తే ఏ అధికారిని వదలమాని అవినీతికి కొమ్ము కాస్తున వారిపై సిబిఐతో విచారణ జరిపిస్తామన్నారు. అనర్హులుగా గుర్తించిన 1600 మంది సియం సభకు వెళ్ళి మీ సమస్యను పశ్నించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ, రూరల్ మండలం అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, నాయకులు పొట్లూరి వెంకటకృష్ణారావు, శొంఠి రామకృష్ణ, కర్రే వెంకటగిరి, నాగరాజు, శేషు, రజనీకాంత్, వీరబద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు ఆణిముత్యాలను ప్రోత్సహిద్దాం

### పేదల ప్రభుత్వమిది-పేదల విద్యాభివృద్ధే లక్ష్యం
### విద్యారంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు
### జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమములో రాష్ట్ర మంత్రి అంబటి



సత్తెనపల్లి: ప్రజాపాలన : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగములో తీసుకొచ్చిన విప్లవాత్మకమైన చర్యల్లో భాగంగానే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కార్పొరేట్ కంటే అధికంగా ఉత్తీర్ణత సాధించారని, వారిని ప్రోత్సహించేందుకే జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమమని రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. గురువారం మండల పరిధిలోని రెంటపాళ్ల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ అధ్యక్ష వహించారు. మంత్రి అంబటి మాట్లాడుతూ ఇది పేదల పక్షపాత ప్రభుత్వమని ఏ విద్యార్థి పేదరికంతో చదువుకు దూరం కాకుండా ఉండేందుకే మీ మేనమామ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసి మీ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. నాడు -నేడు కార్యక్రమంతో పాఠశాలలకు మౌలిక వసతులు,వనరులు కల్పించి మెరుగులు దిద్దామని, అమ్మ ఒడి ప్రభుత్వ పాఠశాలలో హాజరు పెంచామని జగనన్న గోరుముద్ద, విద్యా దీవెన ,వసతి దీవెన లాంటి కార్యక్రమాలు ప్రభుత్వ విద్యారంగానికి పరిపుష్టిని కలిగించాయన్నారు. అనంతరం నియోజకవర్గస్థాయిలో పదో తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను, ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ ఏడాదిలో ప్రథమ స్థానంలో నిలిచిన నాలుగు గ్రూపుల్లో నలుగురు విద్యార్థులకు పురస్కారాలను అందజేసి, ప్రశంసా పత్రాలు, ఆర్థిక నగదును అందించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, కొర్లకుంట వెంకటేశ్వర్లు , స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది వైఎస్ఆర్సిపి నాయకులు,అనుబంధ విభాగాల బాధ్యులు, తదితరులు ఉన్నారు.

## అంగన్ వాడీ కేంద్రాలలో ఆట పాటలతో విద్య



వేటపాలెం, జూన్ 15, ప్రజాపాలన : అంగన్వాడీ కేంద్రాలలో ఆటపాటలతో నేర్పే విద్య, విద్యార్థులలో సృజనాత్మకత ను పెంపొందిస్తుందని, వేటపాలెం ప్రాజెక్టు పరిధిలోని, చీరాల మున్సిపాలిటీ సెక్టార్ సి సూపర్వైజర్ డి.కవిత శ్రీ అన్నారు. సెక్టార్ సి పరిధిలోని భావనారుషి పేట, శి వాలయం వీధి లలోని అంగన్వాడి కేంద్రాలలో, ఆటపాటలతో విద్యలో భాగంగా ముగ్గులతో సంఖ్యలను, అక్షరాలను నేర్పేందుకు, ప్రీ స్కూల్ విద్యార్థులకు నిర్వహించిన, జన భాగీ దారీ కార్యక్రమంలో భాగమైన రంగోలి కార్యక్రమాన్ని, సూపర్వైజర్ కవిత శ్రీ పర్యవేక్షించారు. ఈ సంద ర్భంగా కవిత శ్రీ మాట్లాడుతూ,మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లల్లో, 90శాతం మెదడు అభివృద్ధి చెందుతుందని, శారీరక, సాంఘి క, భాష, మానసిక, మేధ, సృజనాత్మక అభివృద్ధిలు సాధించడానికి, పిల్లల్లో నైపుణ్యతను పెంపొందించుటకు, అంగన్వాడి కేంద్రాలు దోహద పడతాయన్నారు. మూడు సంవత్సరాలు దాటిన పిల్లలందరినీ, అంగన్వాడి కేంద్రాల్లో చేర్చాలని కోరారు. ఆటపాటల ద్వారా విద్యను అందిం చాలని, పలు సలహాలు, సూచనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను, అంగన్‌వాడి సిబ్బందికి సూపర్ వైజర్ కవిత శ్రీ వివరించారు. కార్యక్రమం లో అంగన్వాడీ వర్కర్స్ ఎండి. నీలోఫర్, వి. ప్రియాంక, షేక్ షకీల, తదితర సిబ్బంది, పిల్లల తల్లి దండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం తగదు



పర్చూరు, జూన్ 15, ప్రజాపాలన : ప్రజల జీవితాల్లో వెలుగులు అందించాల్సిన విద్యావ్యవస్థ, వైసిపి పాలనలో నిర్వీర్యం అవుతుందని, విద్యా ర్థుల జీవితాలతో,సీఎం జగన్ చెలగాటం ఆడుతున్నారని, తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు ధ్వజమెత్తారు. గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో, టీఎన్ఎస్ఎఫ్ బాపట్ల పార్లమెంట్ టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు మొవ్వ శరత్‌చంద్ర ఆధ్వర్యంలో, ఫీజు ఎక్కడ కంస మామా' అంటూ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లా డుతూ,వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులకు సక్రమంగా,ఫీజు రీయింబర్స్మెంట్ జరగడం లేదన్నారు. సగం మంది విద్యార్థులకు ఎగ్గొట్టారని మండి పడ్డారు. హాస్టల్ విద్యార్థు లకు, నాణ్యమైన భోజనం అందడం లేదని ధ్వజమెత్తారు. వసతి దీవెన పేరుతో, వంచన కు పాల్పడుతున్నారని,అమ్మ ఒడి వంటి పథకాలు అందరికీ వర్తించడం లేదన్నారు. ఇలా సీఎంజగన్ విద్యార్థులను నయవంచన చేస్తున్నారన్నారు. తెలుగుదేశం హయాంలో హాస్ట ల్ విద్యార్థులకు రూ.18,500 ఇస్తే జగన్ రూ.15 వేలు ఇస్తు న్నారన్నారు. నాలుగేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేదన్నారు. జగన్ మో హన్ ప్రాథమిక విద్య ను, అధమ స్థాయికి తొక్కేశారన్నారు. ప్రాథమిక విద్య, దేశంలో ఏపీ 19వ స్థానంలో ఉందన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం ఉ పాధ్యాయు లను నీచంగా చూసే పరిస్థితి ఉందన్నారు. 8000 గవర్నమెం ట్ స్కూల్స్‌ని, జగన్ ప్రభుత్వం మూసివేసిందన్నారు. నాడు, నేడు పేరుతో కోట్ల రూపాయలు కొట్టేస్తున్నారని ఆరోపించారు. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. టి.ఎన్. ఎస్.ఎఫ్.బాపట్ల పార్ల మెంట్ అధ్యక్షులు మొవ్వ శరత్ చంద్ర మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వ బేసిక్ ఫౌండేషన్ సర్వేల్లో, ఏపీ 29వ స్థానంలో ఉందన్నారు. 3.90 లక్షల మంది గవర్నమెంట్ స్కూల్లో చేరకుండా అడ్మి షన్ తగ్గిపోయాయన్నారు. ఉన్నత విద్యలలో అడ్మి షన్స్ రోజురోజుకు తగ్గిపోతున్నాయన్నారు. వైసిపి పాలనలో మాతృభాష తెలుగు కను మరుగయ్యేలా ఉందన్నారు. ముఖ్యమంత్రికి అవగాహన లేకపోవడం వల్ల, ఇలాంటి దుస్థితి వచ్చిం దన్నారు. ఎయిడెడ్ స్కూల్స్ ఆస్తులు కొట్టేయడానికి, ఆ స్కూల్స్‌ని చాలా వరకు మూసివేశారన్నారు. విదేశీ విద్య ద్వారా, 230 మందికి మాత్ర మే సహాయం అందించారని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక, విద్యను పూర్తిగా నాశనం చేసిందన్నారు. సమావేశంలో టి.ఎన్.ఎస్.ఎఫ్ సంత నూ తలపాడు నియోజకవర్గ అధ్యక్షులు గొల్లపూడి శ్రీనివాసరావు, దేవేందర్ బాలాజీ, తలశీల మోహన్, టి.ఎన్.ఎస్. ఎఫ్ సోషల్ మీడీయా కో ఆర్డీ నేటర్ మహేంద్ర,గుమ్మడి సా యి, సాయిరామ్, సునీల్, ప్రసా ద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

### వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి.రమణారెడ్డి



చీరాల, జూన్ 15, ప్రజాపాలన : రైతాంగ సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని, రైతుల శ్రేయస్సు కోసం,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పలు సంక్షేమపథకాలను అమలు చేస్తున్నారని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. ముస్లిం షాదీఖానా నందు,చీరాల సబ్ డివిజన్ పరిధిలోని చీరాల, వేటపాలెం,చినగంజాం మండలాల లోని, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులు,ఎంపీఇఓ లకు సామర్థ్యం పెంపుపై, జరిగిన శిక్షణ కార్యక్రమంలో గౌరవ అతిథిగా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ, చీరాల నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసిపి ఇన్చార్జ్ కరణం వెంకటేష్ లు, రైతాంగ సంక్షేమానికి, చేపడుతున్న చర్యలను వివరించారు. శిక్షణలో భాగంగా వేసవి దుక్కులు చేయటం వలన, నేల నీటి నిల్వ సామర్థ్యం పెరగటమే కాకుండా, నేల లోపలి పొరలలో ఉండే, పంటలకు నష్టం కలిగించే, నష్టం చేయు, చీడ పీడల అవశేషాలు, బయటపడి నిర్మూలిం చ బడతాయని, జిల్లా వనరుల కేంద్రం బాపట్ల శిక్షణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ అగ్రికల్చర్ ఎం.విజయనిర్మల తెలియచేసారు. బాపట్ల శాస్త్రవేత్త డాక్టర్.సురేఖ వివిధ పంటలలో విత్తనశుద్ధి చేయు విధానం, మేలు గురించి వివరించారు. పచ్చిరొట్ట పైర్లు అయిన జీలుగ, పిల్లి పెసర, జను ము మొదలగు పంటలు వేసి పోటీగా దశలో నేలలో కలియ దున్నటం వలన, నేలలో కార్బన శాతం మెరుగై,భూమి సారవంతమ వుతుందని వివరించారు. సమగ్ర పంటల యాజమాన్యం క్రింద, విత్తన రకాల ఎంపిక, కలుపు యజమాన్యం, నీటి యాజమాన్యం, చీడ పీడల నివారణ పద్ధతులు, పోషక ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. సహాయ పశు సంవర్ధక శాఖ సంచాలకులు ఎస్.చిట్టిబాబు పశుసంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాల గురించి పశువుల భీమా, రాయితీల వంటి అంశాల గురించి వివరించారు. ఏపీఎంఐపీ బాపట్ల ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణ, నీటి పారుదల పద్ధతులు మరియు నీటి పారుదల పరికరాలైన డ్రిప్, స్ప్రింక్లర్ రాయితీ గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం డాట్ సెంటర్ బాపట్ల కో ఆర్డినటర్ డాక్టర్.ఎంసీ ఓబయ్య వివిధ పంటలలో, సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు వివ రిస్తూ, వేరుశనగ పంట పూతదశలో ఎకరాకు, 200 కేజీల జిప్సం వేసుకోవాలని, ప్రతి మూడు పంటల కొకసారి ఎకరాకు 20 కేజీల జింక్ సల్ఫేట్ వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయసంచాలకులు, చీరాల ఎన్.ఉషారాణి, వ్యవసాయ అధికారులు బి.ఉమామహేశ్వర, భాస్కరరావు, ఎం.సరిత, చీరాల ఉద్యానశాఖ అధికారి పి.ఆలేఖ్య, నీటి పారుదల శాఖ అధికారులు బి.ఆదిలక్ష్మి, బి.సంధ్య, బి. మురళీకృష్ణ, జిల్లా ఉద్యానశాఖ అధికారి పి.జెన్నమ్మ, ఏఇవో లు గౌన్‌బాషా, కె.రాజ్యలక్ష్మి, సుబ్రమణ్యం,మాబ్ చైర్ పర్సన్ కావూరి రమణారెడ్డి గ్రామ విఎఎ, విహెచ్ఎ, ఎంపీఇఓ లు పాల్గొన్నారు.

## అవగాహన కొరకు గ్రామాన్ని సందర్శించిన ఏజీ బీఎస్సీ 160 మంది విద్యార్థులు




బాపట్ల జిల్లా ప్రజా పాలన జూన్ 14: భర్తిపూడి గ్రామంలో బాపట్ల వ్యవసాయ కళాశాల ఏజీ బీఎస్సీ మొదటి సంవత్సరం 160 మంది విద్యార్థులు గ్రామ పంచాయతీ వ్యవస్థ మరియు గ్రామంలో పరిస్థితులు గ్రామస్థితిగతులు తదితర అంశాలపై అవగాహన కొరకు గ్రామాన్ని సందర్శించారు. ఇందులో భాగంగా గ్రామపంచాయతీ వ్యవస్థ మరియు గ్రామ పంచాయతీల ద్వారా పరిపాలన సంబంధిత అంశాలపై పంచాయతీ కార్యదర్శి టి సాయి పవన్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు తదుపరి విద్యార్థులు గ్రామంలో పర్యటించి గ్రామస్థులతో మాట్లాడి వివిధ విషయాలను తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ విజయానందం మరియు డాక్టర్ ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు

## మట్టిలో నుండి మణిక్యాలు వెలికితెసే పనిలో జగనన్న - ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. : జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేడుకగా జగనన్న ఆణిముత్యాల కార్యక్రమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు విద్యావ్యవస్థలో వినూత్న సంస్కరణలు తీసుకువచ్చి మట్టిలో నుండి మణిక్యాలు తీసుకువచ్చే పనిలో ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పనతో పాటు,ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ ఏర్పాటు చేయడం, పిల్లలకు 8 వస్తువులు విద్యా కానుకగా ఉచితంగా అందిస్తున్నారు అన్నారు. జగ్గంపేట మండలంలో రాజపూడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ప్రథమ స్థానంలో నిలిచి కార్పొరేట్ వ్యవస్థను నివ్వెరపరిచారన్నారు. ఉప సర్పంచ్ బండారు రాజా మాట్లాడుతూ జగన్ గారు ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి పరుస్తున్నారని అన్నారు. పాఠశాల హెడ్ మాస్టర్ మాట్లాడుతూ పిల్లలకు ముఖ్యమంత్రి టాబ్స్ అందించి సాంకేతిక విద్య అందుబాటులో కి తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయా స్థానాలు సంపాదించన విద్యార్థులను అభినందించి, వారికి నగదు ప్రోత్సాహం, సర్టిఫికెట్ అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చిట్టిమాని సత్యనారాయణ, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తాం

**శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 23 నుంచి ప్రారంభమవుతున్నాయి. ధర్మరాజుల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు శ్రీకాళహస్తి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 23 నుంచి పది రోజులు పాటు అంగరంగవైభవంగానిర్వహించనున్నారు.ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్లో అగ్నిగుండ మహోత్సవం లో సుమారు 10 వేల మంది భక్తులు అగ్నిగుండం తొక్కి మొక్కులు చెల్లిస్తారు. ఈ ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తారులి. లిఈ నేపథ్యంలో ఆలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను దేవస్థానం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులులి లిగురువారం పరిశీలన చేశారు. ఆలయంలో జరుగుతున్న వివిధ రకాల పనులను పరిశీలించి, ఇంజనీరింగ్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎక్కడ కూడా గత ఏడాదిలాగే తొక్కిసలాటకు తావు లేకుండా పటిష్టమైన క్యూలైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారులి. లిఉత్సవాలు లో వాహన సేవలు టైం టు టైం జరిగేలా ఏర్పాటు చేయాలని దేవస్థానం అధికారులకు సూచించారు. దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి గారి సూచనలతో తమ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో రెండో ఏడాది ద్రౌపతి సమేత ధర్మరాజు స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగాలి నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది అగ్నిగుండం తొక్కే భక్తులకు కంకణానికి వసూలు చేసే రుసుము పూర్తిగా ఉచితం అని తెలిపారులి. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు చింతామణి పాండు, దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఏఈ వేణుగోపాల్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీ పట్టణ ప్రముఖులు భాస్కర్ ముదిరాజ్, పసల కుమారస్వామి, బాలశెట్టి నరసింహులు, ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు.

## స్థానికుల కొరియోగ్రాఫర్లకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో సంస్కృతి కార్యక్రమంలో తొలి ప్రాధాన్యత కల్పిస్తాం



శ్రీకాళహస్తీశ్వర డాన్సర్స్ కొరియోగ్రాఫర్స్ అసోసియేషన్ యూనియన్ నూతనంగా ఏర్పడిన సందర్భంగాలి లిశ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు గారినిలి లిమర్యాదపూర్వ కలిసి ఆశీస్సులు తీసుకున్నారు అనంతరం నూతనంగా ఏర్పడిన కొరియోగ్రాఫర్ అసోసియేషన్‌లి లిసభ్యులుకి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు గారు శేష వస్త్రంతోసత్కరించి స్వామి అమ్మ వార్ల చిత్రపటాన్ని బహుకరించారులి.ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర డాన్సర్స్ కొరియోగ్రాఫర్స్‌లి లిఅసోసియేషన్ యూనియన్ నూతనంగా ఏర్పడిన సందర్భంగా కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.లిఈసారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సంస్కృత కార్యక్రమంలో తొలి ప్రాధాన్యత శ్రీకాళహస్తి పట్టణంలో డాన్స్ అకాడమీ వారికి వచ్చేలా కృషి చేస్తానని తెలియజేశారు. అదేవిధంగా రామసేతు వంతెన వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని సందర్భంగా మీ కొరియోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులతో ఆధ్వర్యంలో నృత్యం ప్రదర్శన ఏర్పాటు చేసే విధంగా ఏర్పాటు చేస్తానని తెలియజేశారు.శ్రీకాళహస్తీశ్వర డాన్సర్స్ కొరియోగ్రాఫర్స్ అసోసియేషన్ యూనియన్ సభ్యులందరికీ తల్లి జ్ఞానప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల చల్లని దీవెన ఉంటుందని తెలిపారులి. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఏ.పోలయ్య,ఉపాధ్యక్షుడు ఉమాపతి,సెక్రటరీ ముజీబ్.జాయింట్ సెక్రటరీ పి.వెంకటాచలం,కోశాధికారి ఎం.ఎస్.ఆషా

## నీట్ ఫలితాల్లో అర్క విద్యాసంస్థల విద్యార్థులు సంచలనం




గుంటూరు: నీట్ ఫలితాలలో గుంటూరు ఆర్క కాలేజీ విద్యార్థులు ఆల్ ఇండియా స్థాయిలో అన్ని కేటగిరీల్లో ఉత్తమ ర్యాంకులు సాధించారని ,సంస్థల చైర్మన్ బి శ్రీరామ్ తెలిపారు. డి. లక్ష్మీ ప్రసన్న 439, ర్యాంక్ , 2000 ర్యాంక్ లోపు 2, 10,000 లోపు 16, 15,000 లోపు 34, 20,000 లోపు 48 , మంది విద్యార్థులు ర్యాంకులు సాధించి జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించారాని పేర్కొన్నారు. పరీక్షలకు మొత్తం 257 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 132 మంది అన్ని కేటగిరీల్లో ర్యాంకులు వచ్చాయని, చైర్మన్ తెలిపారు. అదేవిధంగా ఎంసెట్ ప్రకటించిన ఫలితాల్లో ఆర్కా కాలేజీ నుండి 300 విద్యార్థులు పరీక్షలు వ్రాయగా వీరిలో 536 ర్యాంక్ సాధించారని, 5, 000లోపు 30 మంది, 10,000 లోపు 70 మంది, 15, 000లోపు 100 మంది, 20, 000లోపు 160 మంది విద్యార్థులు మంచిర్యాంకులు సాధించారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైర్మన్ శ్రీరామ్ డైరెక్టర్లు అనిల్ కుమార్, వాసు, విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు తల్లిదండ్రులు సంస్థల అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.లి

## పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చింతిరాల శ్రవణ్ కు ఎంబిబిఎస్ అవకాశం

**నీట్ ఎగ్జామ్ లో 575 మార్కులతో మెరిసిన ఆణిముత్యం**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 15 ( ప్రజా పాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చింతిరాల బాలు కుమారుడు చింతిరాల శ్రావణ్ కుమార్ నీట్ ఎగ్జామ్ లో 575 మార్కులతో ఎంబిబిఎస్ సీట్ సాధించారు.ఎంబిబిఎస్ సీట్ సాధించిన శ్రావణ్ కుమార్ ను నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అభినందించారు.కేక్ పెట్టి బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.సమాజంలో అందరు గౌరవించే విధంగా నడుచుకొని వైద్య రంగంలో మంచి పేరు తెచ్చుకొని పేషంట్ల మనల్ని పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో తండ్రి చింతిరాల బాలుతో పాటు దేవరకొండ సుబ్బారావు,నూనె రాజు,నూనె బాలకోటయ్య తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా జరిగిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం



ప్రజాపాలన న్యూస్. శ్రీకాళహస్తి: ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులను మరింత ప్రోత్సహించడం కోసం జగనన్న ఆణిముత్యాల ప్రోత్సాహకాలు పేరుతో ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా ఈరోజు శ్రీకాళహస్తిలో పదవతరగతి,ఇంటర్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శ్రీకాళహస్తి బాలికల ఉన్నత పాఠశాల నందు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు పాల్గొని విద్యార్థులతో కలిసి నృత్యప్రదర్శనలో పాల్గొని విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాల పేరిటవిద్యార్థులకు నగదు బహుమతితో పాటు మెరిట్ సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు.స్కూల్ ప్రధానోపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను కూడా సత్కరించారు.శ్రీపవిత్ర రెడ్డి మాట్లాడుతూ....జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల కోసం అందిస్తున్న అనేక పథకాలు, తల్లిదండ్రులకు పిల్లల చదువుకు సంబంధించి భరోసా ఇస్తున్నాయనివిద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి విద్యా సంస్కరణలు తీసుకు వస్తున్న జగనన్న, చిన్నారుల చదువుకు తల్లిదండ్రులకు కావలసిన ఆర్థిక భరోసాను కూడా అందిస్తునారు. జగనన్న ఆణిముత్యాల పేరిట ముఖ్యమంత్రివర్యులు విద్యార్థులకు అందజేసిన నగదులు వారి ఉన్నత విద్యకు వినియోగించుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ మండల అధికారులు, స్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు, వైఎస్ఆర్సిపి నాయకులు గోర,కొల్లూరు హరి,ఫజల్,పాలమంగలం రవి,దీపిక,జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా పేరుపోగు దాసు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 15. (ప్రజా పాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామానికి చెందిన పేరుపోగు దాసును నియమించారు.ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే పేరుపోగు దాసు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబును పార్టీ కార్యాలయం కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.నూతన ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా డా.చదలవాడను కలిసిన దాసును డా.అరవింద బాబు అభినందించారు.పార్టీ బలోపేతానికి కష్ట పడి పనిచేసి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా పేరు ప్రతిష్టలు పొందాలని,పార్టీలో మరెన్నో పదవులు పొందడానికి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పదవి పునాది అవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి,మందలపు వెంకటరత్నం,మామిల్లపల్లి అదిబాబు,కొట్ట కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 16, జూన్ 2023

# నాలుగేళ్ల డిగ్రీ: విద్యా ఉన్నతికేనా?


నేడుఉన్నత విద్యా రంగంలో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. మోదీ సర్కార్ తెచ్చిన జాతీయ విద్యావిధానం–2020ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శరవేగంతో అమలు చేస్తూ, గత రెండేళ్ళలో పాఠశాల విద్యా స్థాయిలో చేపట్టిన 'సంస్కరణలు' ఎంతటి తీవ్ర పర్యవసానాలకు దారి తీసాయో కళ్ళముందు కనిపిస్తోంది. వేలాది ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయి. పాఠశాల విద్యలో బోధన, అభ్యాస ప్రక్రియ యావత్తూ అస్తవ్యస్తంగా తయారైంది. ప్రస్తుతం ఉన్నత విద్యను కూడా వధ్యశిల మీదకు ఎక్కించడానికి రాష్ట్ర ఉన్నత విద్యామండలి, ఉన్నత విద్యా కమిషనరేట్‌ల ఉమ్మడి 'అర్చకత్వం'లో ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేంద్ర సంస్థల నుంచి వచ్చే నిరంకుశ ఆదేశాలను తలవంచి అమలు చేయడమే విద్యాశాఖ అధికారుల 'పవిత్రకార్యం'గా భావించే భావ దారిద్ర్యం తాండవిస్తోంది. విద్యావేత్తలు, మేధావులు, అధ్యాపకుల అభిప్రాయాలను సేకరించకుండా, క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులను గమనించకుండా, చాలా హడావిడిగా, ఏకపక్షంగా నిర్ణయాలను రుద్దుతున్నారు.నాలుగేళ్ల డిగ్రీ ప్రోగ్రాం గురించి తొలుత చూద్దాం. ఇది కేవలం డిగ్రీ కోర్సును అదనంగా ఒక సంవత్సరం పొడిగించే సాధరణ మార్పు కాదు. డిగ్రీ విద్య లక్ష్యాన్ని, పాఠ్యప్రణాళికను తిరోగమన దిశలో సమూలంగా మార్చివేసే బృహత్ పథకమది. దీనివల్ల ఇప్పటివరకు మూడేళ్ళ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ఉన్న సైన్స్, ఆర్ట్స్ అనే విభజన తొలగిపోవడమే కాక, వీటిలో ఒకదానితో మరొకటి సహసంబంధమున్న మూడు బేసిక్– కోర్ సబ్జెక్టుల గ్రూపు కాంబినేషన్‌ను ఎన్నుకొని అధ్యయనం చేసే శాస్త్రీయ పద్ధతికి తిలోదకాలివ్వనున్నారు. ఇప్పటి నుంచి నాలుగేళ్ల పాటు ఏదైనా ఒక సింగిల్ సబ్జెక్టును మాత్రమే మేజర్‌గా ఎన్నుకొని మిగతా సబ్జెక్టులు మైనర్‌గా నిర్దిష్ట సంఖ్యలో క్రెడిట్స్ పొందాలి. ఈ మేజర్ లేదా మైనర్‌లలో బేసిక్, అప్లయిడ్, స్కిల్ ఓరియెంటెడ్ సబ్జెక్టులు ఏవైనా కావచ్చు, ఒక దానికి, మరొక దానికి సంబంధం లేకుండా కూడా ఉండవచ్చు. ఉదాహరణకు ఒక విద్యార్థి కంప్యూటర్స్ లేదా బయాలజీ లేదా కెమిస్ట్రీ వంటి సబ్జెక్టును మేజర్‌గా తీసుకొని, టూరిజం గైడెన్స్, ఆన్‌లైన్ బిజినెస్, అడ్వర్టైజింగ్, షేర్ మార్కెటింగ్ వంటి అనేక స్కిల్ ఓరియెంటెడ్ సబ్జెక్టులను, కొన్ని లైఫ్ స్కిల్స్ కోర్సులను మైనర్స్‌గా తీసుకోవచ్చు. ఈ మైనర్ సబ్జెక్టులను ఒకే కాలేజీకి వెళ్ళి, క్లాస్ రూమ్ టీచింగ్ ద్వారా నేర్చుకోవలసిన అవసరం లేదు. వేరొక కాలేజీ లేదా ఏ ఆన్‌లైన్ ప్లాట్ ఫామ్ ద్వారా అయినా క్రెడిట్స్ పొందితే చాలు. ఇలా నాలుగు సంవత్సరాల పాటు, ముఖ్యంగా మార్కెట్ ఓరియెంటెడ్, స్కిల్ ఓరియెంటెడ్ కోర్సులలో బోలెడు క్రెడిట్స్ సంపాదిస్తే డిగ్రీ ఆనర్స్ పొందవచ్చు. అనంతరం ఒక సంవత్సరం పీజీ ఉంటుంది లేదా నాలుగో ఏడులో డిగ్రీ ఆనర్స్ విత్ రీసర్చ్ చేస్తే నేరుగా పీహెచ్‌డికి రిజిస్టర్ చేసుకోవచ్చు. అలాగే మల్టీపుల్ ఎగ్జిట్ లేదా ఎంట్రీ ఆప్షన్ కింద మూడు సంవత్సరాల తరువాత డిగ్రీ, రెండు సంవత్సరాల తరువాత డిప్లమో, ఒక సంవత్సరం తరువాత సర్టిఫికెట్ కూడా పొందే అవకాశం ఉంది. ఏ దశలో ఎగ్జిట్ అయినా తిరిగి ఎంట్రీ అయి చదువును కొనసాగించవచ్చు. రాబోయే ఈ బృహత్ మార్పులను నిశితంగా పరిశీలిస్తే ప్రధానంగా మూడు ప్రశ్నలు తలెత్తుతాయి. ఒకటి– ఉన్నత విద్యలో కాలపరిమితిని, కోర్సుల స్వరూప, స్వభావాలను ఎవరు నిర్ణయించాలి? వీటిని నిర్ణయించడానికి ప్రభుత్వ అడుగులకు మడుగులొత్తే సోకాల్డ్ మేధావులతో నిండిన రాష్ట్ర విద్యామండలికి, బ్యూరోక్రటిక్ ఉన్నత విద్యా కమిషనరేట్‌కు అర్హత ఉందా? అలా అయితే ఇక యూనివర్సిటీలు ఎందుకు? వాటిల్లోని అకడమిక్ బాడీలు, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఎందుకు? ఇది యూనివర్శిటీల అటానమీని యథేచ్ఛగా కాలరాయడం కాదా? రెండు– డిగ్రీ విద్యలో బేసిక్–కోర్ సైన్సు, ఆర్ట్స్, హ్యూమనిటీస్ సబ్జెక్టుల అధ్యయనం అవసరం లేదా? విద్య మౌలిక సూత్రాల ప్రకారం విజ్ఞానాన్ని ఆర్జించడానికి, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడానికి బేసిక్–కోర్ సైన్సు, ఆర్ట్స్, హ్యూమనిటీస్‌లలో లోతైన అధ్యయనం, వాటి తాత్విక–నైతిక అవగాహన చాలా అవసరం. ఈ అధ్యయనం ఆధారంగానే ఆయా శాస్త్రాల అన్వయింపు కారణంగా సాంకేతిక అభివృద్ధి సాధ్యమవుతుంది. వివిధ శాస్త్రాలు అనుసరించే శాస్త్రీయ పద్ధతిని తెలుసుకోకుండా, వాటి అన్వయింపును, ఆవిష్కరణలను అర్థం చేసుకోలేం. ఉదాహరణకు ఒక దానితో మరొకటి సన్నిహితంగా అనుసంధానమై ఉన్న మ్యాథ్స్, ఫిజిక్స్, కెమెస్ట్రీ సబ్జెక్టుల కాంబినేషన్ లేకుండా వాటిలో ఏ సబ్జెక్టునూ సరిగ్గా అధ్యయనం చేయలేం. ఈ దృష్ట్యా సింగిల్ మేజర్ అనే భావన డిగ్రీ విద్యను విధ్వంసం చేయడానికి ఉద్దేశించినది. మూడు%--% డిగ్రీ విద్య లక్ష్యం చాలా సంకుచిత అర్థంలో కేవలం ఉద్యోగాన్నో, ఉపాధినో పొందడమా? విద్యార్థులు కొంత సమాచారాన్ని తెలుసుకోవడం, ఏవో కొన్ని స్కిల్స్ నేర్చుకోవడం, ఏదో చిన్నా చితకా ఉద్యోగానికి లేదా ఉపాధిని పొందడానికి అర్హులుగా చేయడం డిగ్రీ, పీజీ విద్య లక్ష్యం కాదు. విద్యార్థులు తాము ఎంచుకున్న సబ్జెక్టులలో అకడమిక్‌గా మంచి పట్టును సాధించేలా గట్టి బోధనను జరపాలి. డిగ్రీ అనంతరం పీజీ స్థాయిలో ఒక సబ్జెక్టులో లోతైన అవగాహనకు, పరిశోధనకు తపనను కలిగించాలి. అలా డిగ్రీ, పీజీ చేసిన వారి నుంచే భవిష్యత్తులో ఉత్తమ ఉపాధ్యాయులు, పరిశోధకులు పుట్టుకొస్తారు. ఇందుకు భిన్నంగా ప్రస్తుత మార్పుల వెనుక విద్యార్థులను జ్ఞానంలేని, శాస్త్రీయ దృష్టిలేని, మేధోసంపత్తి లేని, నైతిక బలం లేని, అసమర్థులుగా తయారుచేసే ప్రమాదకర యత్నం దాగి ఉంది.వాస్తవానికి నాలుగేళ్ల డిగ్రీ ఉండాలని దేశంలోని, రాష్ట్రంలోని ఏ యూనివర్సిటీ సిఫార్సు చేయలేదు. ఈ అమెరికన్ మోడల్‌ను గుడ్డిగా కాపీ చేసి, ప్రవేశపెట్టే ప్రయత్నం పదేళ్ళ క్రితం డిల్లీ యూనివర్సిటీ అధికారులు చేసినప్పుడు, అక్కడి విద్యార్థులు, అధ్యాపకులు తీవ్రంగా వ్యతిరేకించి రద్దు చేయించారు. ఎందుకంటే మూడేళ్ళ డిగ్రీ చదవడమే పేద, దిగువ, మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో వ్యయప్రయాసలతో కూడిన పని. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలలో 57 వేల సీట్లు ఉండగా గత సంవత్సరం సగానికి సగం తగ్గిపోయి 26 వేల మంది మాత్రమే చేరారు. ఇక నాలుగోయేడులో ట్యూషన్ ఫీజులు, సెమిస్టర్ ఫీజులు, ఇతర అనేక ఖర్చులు అదనపు భారమవుతాయి. దీనితో మల్టీపుల్ ఆప్షన్స్ ప్రకారం మధ్యలోనే డ్రాప్ అవుతారు. కేవలం ఆర్థికంగా స్థితిమంతులు మాత్రమే డిగ్రీ ఆనర్స్ చేయగలుగుతారు. ఇది డిగ్రీ విద్యార్థుల మధ్య వ్యత్యాసాన్ని, వివక్షతను సృష్టిస్తుంది. అలాగే రకరకాల మల్టీ డిసిప్లీనరీ, మార్కెట్ ఓరియెంటెడ్ కోర్సులను ప్రభుత్వ కాలేజీలు ఎక్కువగా ఆఫర్ చేసే అవకాశం లేదు. ఆయా సబ్జెక్టులను బోధించే అధ్యాపకులు, మౌలిక వసతులు లేవు. దీనితో విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి ఆశలతో ప్రైవేటు కాలేజీల వైపు మళ్ళుతారు. ఇక ఏదైనా సింగిల్ మేజర్ సబ్జెక్టులో కనీసం 25 మంది విద్యార్థులు చేరితేనే, ఆ సబ్జెక్టు ఉంటుంది. ఈ దృష్ట్యా ప్రభుత్వ కాలేజీలలో ఆ సబ్జెక్టులు ఎక్కువ ఉండవు. ఉన్న వాటిలోని బేసిక్–కోర్ సబ్జెక్టులను తగ్గించడం వల్ల అధ్యాపకులను కొత్తగా నియమించవలసిన అవసరం ఉండదు. ఉన్నవారినే ప్రభుత్వం మిగులుగా ప్రకటించవచ్చు.

# రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయాలు - ఒక పరిశీలన




బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పెద్ద ఎత్తున వేగంగా అమలు జరుగుతున్నాయి. మోడీ ప్రభుత్వం చెబుతున్నదల్లా చేస్తున్న వైసిపి ప్రభుత్వం కూడా రాష్ట్రంలో ఇవే విధానాలు అమలు చేస్తోంది. అధికారంలోకి వచ్చిన మూడేళ్ళ కాలంలో 6,16,323 ఉద్యోగాలు కల్పించామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా ప్రకటిస్తోంది. వాటిలో 3,71,777 ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు కాగా 37,908 కాంట్రాక్ట్ ఉద్యోగాలు. మిగిలిన 2,06,638 రెగ్యులర్ ఉద్యోగాలని చెబుతున్నారు. వీరిలో 1,25,110 మంది గ్రామ / వార్డు సచివాలయ ఉద్యోగులు. 51,387 మంది ఆర్‌టిసి ఉద్యోగులు.రాష్ట్ర అధికారిక లెక్క ప్రకారం 10,98,012 ఉద్యోగులు ఉండగా 2,61,311 మంది పాత పెన్షన్ విధానం అమలయ్యే రెగ్యులర్ ఉద్యోగులు. 3,08,984 మంది సిపిఎస్ ఉద్యోగులు. మిగిలిన 5,27,717 మంది ఏ పెన్షన్ లేని వారు. అంటే సుమారు 48 శాతం మంది ఉద్యోగులు ఏ భద్రత లేనివారు, మరొక 28.2 శాతం ఉద్యోగులు అరకొర భద్రత కలిగినవారు. పూర్తి భద్రత కలిగిన ఉద్యోగుల సంఖ్య 23.8 శాతం మాత్రమే.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే ముందు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జాబ్ క్యాలండర్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తామని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేస్తానని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని, 27 శాతం ఐ.ఆర్ ప్రకటించి దానికంటే మేలైన వేతన సవరణ అమలు చేస్తానని, డిఏలు రెగ్యులర్‌గా సకాలంలో చెల్లిస్తానని అనేక వాగ్దానాలు చేశారు. కాని, ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదు. గ్రామ / వార్డు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు మినహా మరే కొత్త ఉద్యోగాలు సృష్టించలేదు సరికదా ఉన్న రెగ్యులర్ ఖాళీలేవీ భర్తీ చేయలేదు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో ఉద్యోగ సంఘాల జెఏసిలు సమస్యలపై పోరాటం ప్రారంభించాయి. మరోవైపు ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాలు కూడా సమస్యలపై కార్యాచరణకు పిలుపునిచ్చాయి. పరిస్థితులు వ్యతిరేకంగా మారుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి కొన్ని నిర్ణయాలు వెల్లడించింది. చర్చకు పెద్దగా అవకాశమివ్వకుండా వాటినే జూన్ 7వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదించినట్లుగా ప్రకటించారు. మంత్రివర్గ నిర్ణయాలలో అతి ముఖ్యమైనది పెన్షన్ సమస్య. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. 4 సంవత్సరాలు గడిచినా హామీ నిలుపుకోకపోవడంతో సిపిఎస్ ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ నేపథ్యంలో మంత్రివర్గం సిపిఎస్ రద్దు చేస్తున్నట్లు, దాని స్థానంలో "గ్యారంటీ పెన్షన్ స్కీమ్" (జిపిఎస్) అమలు చేయనున్నట్లు ప్రకటించింది. మూల వేతనంలో 50 శాతం పెన్షన్‌గా ఇస్తామని, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డియర్‌నెస్ రిలీఫ్ కూడా ఇస్తామని చెబుతున్నది.పాత పెన్షన్ విధానం పునరుద్ధరిస్తే 2041 నాటికి 65,234 కోట్లు పెన్షన్లకే చెల్లించాల్సి వస్తుందని, 2070 నాటికి అది 3,73,000 కోట్లకు చేరుతుందని లెక్కలు చూపుతున్నారు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై మోయలేని భారం పడుతుందని, అందుకే ఉభయ తారకంగా జిపిఎస్ తెచ్చామని చెబుతున్నారు. అంతేగాదు తమ విధానమే దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శమవుతుందని గొప్పలు చెబుతున్నారు.దేశంలో సిపిఎస్ విధానం అమలులోకి తెచ్చేటప్పుడు ఆనాటి బిజెపి ప్రభుత్వం కూడా రిటైర్ అయిన తర్వాత లక్షలాది రూపాయలు ప్రయోజనం కలుగుతుందని, పాత పెన్షన్ విధానం కంటే ఎక్కువ పెన్షన్ లభిస్తుందని ఉద్యోగులను భ్రమలకు గురి చేసింది. దానికి కాంగ్రెస్ కూడా వంతపాడింది. 20 సంవత్సరాలు గడిచాక దాని అసలు స్వరూపం ఏమిటో అందరికీ అర్థమైంది. అందుకే ఎవరు పాత పెన్షన్ విధానం అమలు చేస్తామంటే వారికి ఉద్యోగులు అండగా నిలుస్తున్నారు. ఎన్నికల్లో గెలిపిస్తున్నారు. తాజాగా జరిగిన హిమాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక ఎన్నికల ఉదంతం పరిశీలిస్తే అర్థమవుతుంది. పాత పెన్షన్ విధానం అమలు చేస్తానన్న కాంగ్రెస్‌కే పట్టం గట్టారు. మన రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం టక్కర్ కమిషన్‌ను నియమించింది. దాని సిఫారసుల మేరకు 50 శాతం పెన్షన్ కూడా ఇస్తామని చెప్పింది. కాని, పాత పెన్షన్ విధానం అమలు చేస్తానన్న జగన్‌కే ఉద్యోగులు ఓట్లు వేశారు. అధికారంలోకి తెచ్చారు. తీరా ఇప్పుడు జిపిఎస్ అమలు చేస్తామని మంత్రివర్గం ప్రకటించడంతో ప్రభుత్వం తమని మోసగించిందని ఆగ్రహావేశాలతో రగిలిపోతున్నారు.సిపిఎస్ రద్దు కోసం పోరాటం అంటే ఉపాధ్యాయులపై కేసులు నమోదు చేస్తున్నారు. ముఖ్యంగా యుటిఎఫ్ నాయకత్వం 65 మందిపై అనేక రకాల సెక్షన్లు బనాయించి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు. అంతే తప్ప పాత పెన్షన్ విధానం కోసం పోరాడుతున్న సంఘాలతో ముఖ్యమంత్రిగాని, రాష్ట్ర ప్రభుత్వం గాని జిపిఎస్‌పై చర్చించలేదు. కేవలం తమకు అనుకూలమైన జెఏసి నాయకులతోనే చర్చించి నిర్ణయాన్ని ప్రకటించారు.మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తామని చెబుతున్న గ్యారంటీ పెన్షన్ విధానం పట్ల కూడా ఉద్యోగుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిపిఎస్ విధానం ఆచరణలో కాగితాలకే పరిమితమవుతుందా? పిఎఫ్‌ఆర్‌డిఏ చట్టం నుండి వైదొలగకుండా ఏ విధంగా అమలు చేస్తారు? జిపిఎస్‌కు చట్ట బద్ధత ఏమిటి? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.మంత్రివర్గ నిర్ణయాల్లో మరొక ప్రధానాంశం కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ విభాగాల్లో సుమారు 18 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరుగాక వివిధ కార్పొరేషన్లు, సొసైటీలు, యూనివర్శిటీలు, స్థానిక సంస్థలలో పనిచేసే టైమ్‌స్కేల్, ఫుల్‌టైం కంటింజెంట్, డైలీ వేజ్, పార్ట్‌టైమ్ కంటింజెంట్ ఉద్యోగులు మరో 50 వేల మంది ఉంటారని అంచనా. పాదయాత్ర సందర్భంగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానం ద్వారా నియమితులైన ప్రతి ఒక్కరిని రెగ్యులరైజ్ చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.రాష్ట్ర విభజన జరిగిన 2014 జూన్ 2 నాటికి ప్రభుత్వ విభాగాలలో నోటిఫికేషన్ ఇచ్చి రూల్ ఆఫ్ రిజర్వేషన్లకు అనుగుణంగా నియమితులైన వారు 10,117 మంది ఉన్నారు. వీరిలో రాష్ట్ర విభజన నాటికి 5 సంవత్సరాల సర్వీస్ ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తున్నట్లు మంత్రివర్గం ప్రకటించింది. అంటే, మొత్తం కాంట్రాక్టు ఉద్యోగుల్లో కేవలం 6,666 మంది మాత్రమే రెగ్యులరైజ్ అవుతారు. మిగిలిన వారి సంగతి ఏమిటన్నది స్పష్టత లేకపోవడంతో కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. తమను కూడా రెగ్యులర్ చేయాలని వారు కోరుతున్నారు.మరొక ముఖ్య నిర్ణయం 12వ పిఆర్‌సి ఏర్పాటు. గత పిఆర్‌సి సందర్భంగా కనీసం రిపోర్టు కూడా బయటపెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు ఉద్యోగులు ఇంకా మరచిపోలేదు. ఇచ్చిన ఐ.ఆర్. 27 శాతం కంటే తక్కువ 23 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి పిఆర్‌సి అమలు చేశారు. మొత్తం డిఏలన్నిటిని ముద్దగా కలిపేశారు. పిఆర్‌సి, డిఏ అరియర్లు రూ.7,382 కోట్లు ఇప్పటివరకు ఒక్క పైసా కూడా చెల్లించలేదు. పైగా నాలుగేళ్లలో వాయిదాల రూపంలో చెల్లిస్తామని చెబుతున్నారు. ఎన్నికలు జరిగే నాటికి రాష్ట్ర ప్రభుత్వం ఒక వాయిదా అంటే 175 కోట్లు మాత్రమే చెల్లిస్తుంది. మిగిలిన బకాయి సంగతేమిటి?ఇలాంటి పరిస్థితుల్లో గత పిఆర్‌సి బకాయిలు చెల్లించకుండానే ఇప్పుడు కొత్త పిఆర్‌సి అని ప్రకటిస్తున్నారు. ఇప్పుడు ప్రకటించిన 12వ పిఆర్‌సి ఎప్పుడు తన నివేదిక ఇస్తుందో, పిఆర్‌సి ఎప్పుడు అమలుకు నోచుకుంటుందో, పిఆర్‌సి అరియర్లు ఏ విధంగా చెల్లిస్తారో తెలియదు. అంటే ఈ ప్రకటన రానున్న ఎన్నికల నేపథ్యాన్ని పురస్కరించుకుని చేసినది తప్ప మరొకటి కాదు.జిల్లా కేంద్రాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు 16 శాతం హెచ్‌ఆర్‌ఏ ఇవ్వడం, వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు 010 హెడ్ ద్వారా జీతాలు చెల్లింపు, సొసైటీలు, యూనివర్శిటీల్లో పనిచేసే ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంపు వంటి నిర్ణయాలు కొద్దిమందికి ప్రయోజనం కలిగించే అంశాలుగా ఉన్నప్పటికీ ప్రధానంగా పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, బకాయిల చెల్లింపులపై అరకొర నిర్ణయాలు ఎవరికీ సంతృప్తికరంగా లేవు. కాబట్టి, రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయాలు పున:సమీక్షించాలి. ప్రకటించిన గ్యారంటీ పెన్షన్ విధానానికి బదులుగా పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి. కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలి. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంపుదల చేయాలి. వీటి సాధనకై ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ ఐక్య ఉద్యమాలకు కదలి రావాలి.

# నీరు మన జీవనాధారం



క్యారెల్‌కు నాలుగు బిందెలు కట్టుకొని
పోరడు కస్తీగా సైకిల్ తొక్కంగ
సొమ్మసిల్లిన చైన్ కక్ష్య దాటిన చప్పుడు
బతుకు లంకెను పణం చేసింది
వాలిపోయిన భుజాల
వట్టి పోయిన ఆశలు
నడుం బొక్కలరిగి
వాకిలి కూలిన అక్క చెల్లెలు
వెన్ను వంగిన అమ్మా నాయ్నలనేమని
పలకరిస్తరు ?

దశాబ్దాలు దశాబ్దాలుగా
ఈ ఎడారుల సంచారంలో
వచ్చిపోయే నీటి భ్రమల కోసం
కాలుతున్న గచ్చు మీదా
కందెనింకిన గిరక మీదా
కాళ్లు తడవని నేలమీదా
ఆనని బొక్కెన వెక్కిరింపులు సహించలేదా
!

పుట్టుకకు చావుకూ
ముందే పుట్టిన ఈ నీటి బొట్టు
ఎవరి దురదృష్టమవుతున్నదని !
కలవరిస్తున్న నీటికన్ను నిప్పుల జ్వాల
తెగింపు భగీరథుని వాగ్దానం చేసింది
పరితపించే తాపసులకే ఎరుక
కూకటి వేరు గుబురులోకి పోయి
నీటి తుట్టెను కదిలించటం ఎట్లనో
ప్రవాహాన్ని మళ్లించడం ఎట్లనో
పారే నరాలను అనుసంధానం చేయటం
ఎట్లనో
పరితపించే తాపసులకే ఎరుక
కాలుష్యం చుక్కరాలని
ఊసుల కన్నులకు ఊరడింపు ఎట్లనో
పొక్కిలైన వాకిలిని
తలవంచిన మేఘాన్ని
వెన్నెలనుజి
పిలుచుకోవాలెట్లనోజి

ఎదురు చూపుల ఆత్రానికి
కడగండ్లు కడిగే మిషన్
కదన రంగాన కాలు దువ్వుకుంటూ
పరవళ్లు తొక్కుతున్నది
బతుకు ప్రధాన జీవనాధారం నీరు

ఉపరానంత ఆశలకు ప్రాణం పోస్తూ
వాకిట ఉదయిస్తున్నది
ఏ సూక్ష్మ కణాన్ని శోధించు

మళ్లి పోయిన ఊటలన్నీ ఒకటొకటిగా
బతుకు జలాశయంలోకి చేరుకుంటున్న
జీవ నదుల సవ్వడులే
ఉప్పొడి పులకిస్తున్న
ఆనందాల బాష్పధారలే
రెండు కొలుకుల రెప్పల నిండా
తెలంగాణమంత
హరివిల్లులై పూచే పూలదండలే.

**బెల్లంకొండ సంపత్ కుమార్**

## జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు అందజేసిన మండల యువజన విభాగం అధ్యక్షులు చిలుకూరి



కారంపూడి... జూన్15... ప్రజాపాలన... ప్రతినిధి: పట్టణంలోని ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు పంపిణీ చేసిన కారంపూడి మండలం యువజన విభాగ అధ్యక్షులు చిలుకూరి చంద్రశేఖర్ రెడ్డి అనంతరం విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకు రాగిజావ ప్రారంభించారు వారు మాట్లాడుతూ జగనన్న కు విద్యార్థుల పట్ల ఎంత ప్రేమ అప్యాయత ఉందో విద్యార్థుల తల్లిదండ్రులు అర్థం చేసుకోవాలని వారు అన్నారు అమ్మ ఒడి పథకం పెట్టి నేరుగా తల్లి అకౌంట్లో జమ చేస్తున్న ఏకైక వ్యక్తి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్, బూట్లు, పుస్తకములు, డిక్షనరీ, స్కూల్ యూనిఫామ్, విద్యార్థులు సంబంధించినవి అందజేశారు ఈ కార్యక్రమంలో చెన్నకేశవ స్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్ చల్లా ప్రసాద్, యువ నాయకులు గుండెబోయిన శివ, దొంత అంజి, చిలుకూరి రవీంద్రనాథ్ రెడ్డి, పొందుగల శ్రీను, దస్తగిరి, రాజేష్ నాయక్, అంజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 4 లక్షల 85 వేల రూపాయలు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జూన్ 15 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ పరిధిలో తొర్రగుంటపాలెం కు చెందిన పున్నావలి భ వ్యశ్రీ కు (8సం,వయస్సు) పుట్టుకతోనే చెవుడు(హి యరింగ్ లాస్) ఉండడంతో కోచ్ లర్ ఇంప్లాంట్ సర్జరీ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 4,85,0 00 (నాలుగు లక్షల ఎనభై ఐదు వేల రూపాయలు) ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తంఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, సామినేని ఉదయభాను చొరవతోమం జూరు చేయడం జరిగింది. బుధవారం రాత్రి ఆ పత్రాన్ని లబ్ధిదారునికి అందించారుఈ కార్యక్రమంలో ము న్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,నాయకులు పూసల పుల్లారావు,ఫిరోజ్ ఖాన్,తన్నీరు నాగేంద్ర,దు వ్వల రామకృష్ణ, కానర్ల బాలస్వామి,గుంటుపల్లి వా సు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో అన్ని రోడ్లు సిసి రోడ్లుగా ఏర్పాటు చేస్తా: ప్రభుత్వవిప్, సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జూన్ 15 ప్రజాపాలన ప్రతినిధి పట్టణప రిధిలో చెరువు బజార్ నందు 12 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్లు మరియు పైప్ లైన్ నిర్మాణ ప నులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉ దయభాను శంకుస్థాపన చేశారుఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూరానున్న రోజుల్లో పట్టణంలో ఎ క్కడా మట్టి రోడ్లు లేకుండా అన్ని వార్డ్ లో సిసి రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.ప ట్ట ణ అభివృద్ధి లో భాగంగా అన్ని వార్డులలో మౌలిక స దుపాయాలు కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ట్లు తెలిపారు.పట్టణంలోని ఏ వార్డు నుండి ఫిర్యాదు లు రాకుండా ప్రత్యేక కార్యచరణతో ముందుకు వె ళ్తు న్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,మున్సిపల్ చైర్మన్ రం గాపురం రాఘవేంద్ర,వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌ న్సిలర్లు తన్నీరు నాగేంద్ర, మున్సిపల్ కమిషనర్ మ ల్లేశ్వరరావు,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నా రు.

## ఆడియో రిలీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 15 (ప్రజాపాలన ప్రతినిధి )నరసరావుపేటలోని టౌన్ హాల్ నందు బుదవారం రాత్రి వూ దర్శకత్వంలో జె.డి.చక్రవర్తి, యాక్షన్ కింగ్ అర్జున్ ముఖ్య నటులుగా కర్నాటక మాజీ ముఖ్యమంత్రి సతీమణి రాధిక హీరోయిన్ గా నటించిన"ఇద్దరు" సినిమా డైరెక్టర్ యస్ యస్ సమీర్ అధ్వర్యంలో ఆడియో ఫంక్షన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,పల్నాడు జిల్లా కలెక్టర్ లోటేటి శివశంకర్ ,పుడ చైర్మన్ మిట్టపల్లి రమేష్ ,విళ్ళ చేతుల మీదుగా ఆడియో రిలీజ్ చేశారు.ఈకార్యక్రమంలో సినిమా డైరెక్టర్ లు వైఎస్సార్సీపీ నాయకులు సినిమా అభిమానులు పాల్గొన్నారు.

# వ్యర్థానికి అర్థం- సమస్యకు పరిష్కారం

### పట్టణపరిధిలోని డంపింగ్ యార్డుల నిర్మూలనకు మోక్షం
### 35 యేళ్ళకు పైగా కొనసాగుతున్న ఇబ్బందులు
### మంత్రి అంబటి చొరవతో సమస్యకు చెక్
### ఖాళీ అవుతున్న స్థలంలో పార్క్ గా అభివృద్ధి
### బయోమైనింగ్ ను పరిశీలించిన మంత్రి అంబటి.



సత్తెనపల్లి: ప్రజాపాలన పట్టణ పరిధిలో ఉన్న చెత్త డంపింగ్ యార్డులను ఇక్కడి నుంచి తొలగించాలి అంటూ ఆ ప్రాంత ప్రజలు ఎన్నోసార్లు తమ నిరసనను వ్యక్తం చేశారు. లివ్యర్థాల దుర్వాసన భరించలేక, నిప్పు రాజేస్తే వచ్చే పొగతో ఊపిరాడక, 35 ఏళ్లకు పైగా ప్రజలు సమస్యను భరిస్తూనే ఉన్నారు. ఇబ్బందులతో కలిసి జీవిస్తూనే ఉన్నారు.లి ఈ సుదీర్ఘకాల సమస్యకు ఎట్టకేలకు చెక్ పడనుంది.డంపింగ్ యార్డ్ స్థలం మంత్రి అంబటి రాంబాబు ప్రత్యేక చొరవతో ఖాళీ కానుంది. ఈ ప్రాంతం పార్కుగా అభివృద్ధి చెందనుంది.

**పట్టణాన్ని పట్టిపీడించిన "చెత్త"సమస్య**

సత్తెనపల్లి పంచాయతీగా ఉన్నప్పటి నుంచి ఊరికి శివారులో నున్న నరసరావుపేట మార్గంలో ఖాళీ ప్రభుత్వ స్థలంలో వ్యర్థాలను డంప్ చేయటం ప్రారంభించారు. కాలక్రమీణా మున్సిపాలిటీగా మారినప్పటికీ స్థలాభావంతో పెరుగుతున్న వ్యర్థాలను అక్కడే పోగు చేశారు. పట్టణ జనాభా, నివాసాల విస్తీర్ణతోపాటు డంపింగ్ యార్డ్ లోని దుర్గంధము పెరిగి పోయింది.ఆ ప్రాంత ప్రజలు, ఈ మార్గంలో ప్రయాణికులు, రోడ్డు పక్కనే ఉన్న వ్యర్థాలను తొలగించి స్థలాన్ని ఖాళీ చేయించాలని లిఎన్నోసార్లు నిరసనను వ్యక్తం చేశారు. ధర్నాలు చేశారు. రాస్తారోకోలు నిర్వహించారు. పాలకులకు వినతి పత్రాలు ఇచ్చారు. హామీలిచ్చిన పాలకులు మారారు. పరిష్కారం చూపాల్సిన ప్రభుత్వాలు మారిపోయాయి. సమస్య మాత్రం డంపింగ్ యార్డ్ కొండలా పేరుకుపోయింది.

**మంత్రి అంబటి ప్రత్యేక చొరవతో...**

ఈ దీర్ఘకాలిక సమస్య పరిష్కారానికి మంత్రి అంబటి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో వ్యర్థాలను తొలగించి స్థలాన్ని ఖాళీ చేయించేందుకు నిధులు సమకూర్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రూ. 2.75 కోట్ల నిధులతో బయోమైనింగ్ ( బ్లోయర్ ద్వారా ఎరువును వ్యర్థాలను వేరు చేయడం) ప్రారంభించారు. నర్సారావుపేట మార్గంలోని ఎకరం స్థలంలో 3 వేల మెట్రిక్ టన్నులు, పిడుగురాళ్ల మార్గంలో మూడు ఎకరాల విస్తీర్ణంలో 2 వేల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. వీటిలో ముందుగా నరసరావుపేట మార్గంలోని వ్యర్థాలను వేరు చేయటం 60 శాతం పూర్తయింది. మొత్తం పూర్తికాగానే ఖాళీ స్థలంలో పర్యావరణ హిత వాతావరణంతో పార్క్ ఏర్పాటు చేస్తామని మంత్రి అంబటి ప్రకటించారు. అంబటి చిత్తశుద్ధితో చేస్తున్న కృషితో పట్టణంలో పేరుకుపోయిన డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కానుంది. ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు సేవలను పలువురు ప్రశంసిస్తున్నారు.లి ప్రారంభంలో ప్రధాన రహదారి ప్రక్కనే లిపార్క్ ఏర్పడితే మున్సిపాలిటీ రూపురేఖలు మారిపోనున్నాయి.లి డంపింగ్ యార్డ్ ప్రాంత ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

## విద్యలో ఆణిముత్యాలకు ఘన సన్మానం చేసిన ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జూన్ 15 ప్రజాపాలన ప్రతినిధి పట్టణ పరిధిలో అద్దాల బజార్ కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం నందు నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి ఇంటర్మీడియట్ ఫలితా ల లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ఘన సన్మానం నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలోనే విప్లవాత్మకమైన మార్పులు తీసుకువ చ్చారని అన్నారుప్రభుత్వం విద్యలో నాణ్యత,వి ద్యా ర్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు ఈ వేడుక నిర్వ హిస్తోందని తెలిపారు,మూడు స్థాయిల్లోనూ విద్యార్థు లకు నగదు పురస్కారం,మెడల్,మెరిట్ సర్టిఫికెట్ ఇ వ్వడం జరుగుతుందని,సంబంధిత పాఠశాలకు మె మెంటోతో పాటు ప్రధానోపాధ్యాయులకు,విద్యార్థుల తల్లిదండ్రులను కూడా సత్కరించడం జరుగుతుం దని తెలిపారుమొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.లక్ష, రెండో స్థానంలో నిలిచిన వారికి రూ.75 వే లు,మూడో స్థానంలో నిలిచిన వారికి రూ.50 వేలు బ హుమతి అందివ్వడం జరిగిందని అన్నారుఈ కా ర్య క్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరా వు,మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక, సచివాలయల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, ఎమ్మార్వోలు ఎంఈఓ లు తది తర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ప్రతిభావంతమైన విద్యార్థులే జగనన్న ఆణిముత్యాలు ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జూన్ 15 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చే సిన కార్యక్రమంలో 2023 మార్చి, ఏప్రిల్ పబ్లిక్ పరీ క్షల్లో మొదటి మూడు స్థానాలు సాధించిన ప్రతిభావం తమైన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాల పేరిట ప్రభుత్వం అందజేసిన ప్రోత్సాహకాలను శాసనసభ్యు లు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావువిద్యార్థు లకు పంపిణీ చేసి, వారిని అభినందించారునియోజకవర్గస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి లో ఉత్తమ మార్కులు సాధించిన 5 గురు విద్యార్థు లకుకళాశాలల్లో ఉత్తమ మార్కులు సాధించిన 4 గు రు విద్యార్థులకు రూ.1 లక్ష 10 వేల రూపాయల ప్రో త్సాహకాలను అందజేసినట్లు తెలిపారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైనా తల్లిదండ్రు లు కోరుకునేది విద్యార్థులకు మంచి చదువు చెప్పిం చివారి భవిష్యత్తుకు మంచి మార్గాన్ని చూపించడమేనని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంస్కరణలు ఏ రాష్ట్రంలోనూ లేవుని తెలిపా రు. 'జగనన్న ఆణిముత్యాలు' పేరిట విద్యార్థులను సత్కరించడం గొప్ప విషయం అని కొనియాడారు. టాప్ స్కోరర్లలో సమాన మార్కులు ఎంతమంది సా ధించినా వారందరినీ 'జగనన్న ఆణిముత్యాలు' కింద సత్కరించి, నగదు బహుమతులు అందజేస్తామన్నా రు పదో తరగతి టాపర్లకు మొదటి బహుమతిగా రూ .15 వేలు, రెండో బహుమతిగా రూ.10 వేలు, మూడో బహుమతిగా రూ.5 వేలు నగదు అందజేసామని,ఇం టర్మీడియట్‌లో టాపర్లకు రూ.15 వేలు చొప్పున నగ దు బహుమతులు అందజేస్తామని తెలిపారుఈ కా ర్యక్రమంలో జడ్పిటిసిలు గాదెల వెంకటేశ్వరరావు (బాబు), అమర్లపూడి కీర్తి సౌజన్య, ఎంపీపీ అరిగెల సుందరమ్మ, ఎంఈఓ బాలాజీ నాయక్, ఎమ్మార్వో నరసింహారావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, నాయ కు లు, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విజయలక్ష్మి, పేరెం ట్స్ కమిటీ చైర్మన్ ఓర్సు భవాని, బెజవాడ సౌజన్య తదితరులు పాల్గొన్నారు

## నరసరావుపేట పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా పేరుపోగు దాసు



పల్నాడు జిల్లా నరసరావుపేట జూన్ 15 (ప్రజాపాలన ప్రతినిధి)నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా రొంపిచర్ల మండలం సంత గుడిపాడు గ్రామానికి చెందిన పేరు పోగు దాసును నియమించినట్లు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు తెలిపారు. గురువారం నరసరావుపేట పార్లమెంట్ కార్యాలయంలో దాసుకు నియామక పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు దాసును అభినందించారు. నూతన బాధ్యతలు చేపట్టిన దాసు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా పదవి ఇచ్చిన జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు మరియు నరసరావుపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు రానున్న రోజుల్లో పార్టీ కోసం కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు లోకేష్ బాబు ఆదేశాల మేరకు పార్టీలో పని చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## సీసీ డ్రైనేజ్ కల్వర్టు నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జూన్ 15 ప్రజాపాలన ప్రతినిధి పట్టణ పరి ధిలోని 19 వ వార్డు అనాసాగరంలో ముత్యాలమ్మ గు డి వద్ద 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.3 లక్షల అం చనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ డ్రై నేజీ మరియు కల్వర్టు నిర్మాణ పనులకు శాసనసభ్యు లు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గురువా రం శంకుస్థాపన చేశారుఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ నందిగామ పట్టణ అభివృద్ధిలో భాగంగా 1, 19 మరియు 20 వ వార్డుల పరిధిలో గల అనాసా గరంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్రామీణ వాతావరణం తలపించే అనాసాగరంలో ఇప్పటికే కోటి రూపాయల నిధులతో వైయస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్ ను, ఓపెన్ జిమ్ ను, ప్రత్యేక వాటర్ లైన్ ఏర్పాటు చేశామని, అ దేవిధంగా సీసీ డ్రైనేజ్ లు, సిసి రోడ్లు మరియు కల్వ ర్టు ల నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించామన్నారు. దానితో పాటు అనాసాగరం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు కోటి రూపాయలు నిధులతో నాడు నేడు కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారుఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, మున్సిపల్ కమిషనర్ డా క్టర్ జయరామ్, ఏఈ ఫణి శ్రీనివాస్, కౌన్సిలర్ లు ముందా మరియమ్మ, బండారు వెంకటరావు, పిల్లి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యచంద్రులు ఉన్నంత కాలం తంగిరాల ప్రభాకరరావు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు మాజీఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, దేవినేనిఉమా



నందిగామ జూన్ 15 ప్రజాపాలన ప్రతినిధి మాజీ ఎ మ్మెల్యే తంగిరాల ప్రభాకర్ రావు 9వ వర్ధంతిని నియోజకవర్గంలోని నందిగామ పట్టణంలో కంచికచర్ల పట్టణంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఆయన వర్ధంతిని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్య కర్తలు ఘనంగా నిర్వహించారు ఈ వర్ధంతి కార్యక్ర మంలో భాగంగా పట్టణంలోని ఆయన స్మారకచిహ్నం వద్ద ఆయన కూతురు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌ మ్య మాజీ మంత్రి దేవినేని ఉమా తదితరులు ఆయ న ఘాటు వద్ద పూల మాలలతో ఘన నివాళి అర్పిం చారుఒక సామాన్య కార్యకర్తగా తెలుగుదేశం పార్టీలో సేవలందించి న్యాయవాద వృత్తిలో తనదైన శైలిలో నందిగామ నియోజకవర్గంలో శాసనసభ్యునిగా బల హీనవర్గాలలో ఒక బలమైన ముద్ర వేసిన వ్యక్తిగా స్వ ర్గీయ తంగిరాల ప్రభాకరరావు నిలిచిపోతారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు పేర్కొన్నారు.తం గిరాల ప్రభాకరరావుల జ్ఞాపకాలను, వారు చేసిన సేవ లను ఈ ప్రాంత ప్రజలు ఎన్నటికీ మరువలేరని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు పార్టీని ఎంద రూ వీడినా కష్టకాలంలో ప్రభాకరరావు జెండా భూజా న వేసుకుని అండగా ఉన్నందుకే ఒక సామాన్య కా ర్యకర్తైన తంగిరాలను గుర్తించి చంద్రబాబు నందిగా మ ఎమ్మెల్యేగా గెలిపించారని గుర్తు చేసారు.తంగిరాల పేరు చెపితే అన్ని వర్గాల వారు నేటికీ ప్రశంశి స్తూనే ఉంటారని నాన్న చేసిన ప్రజారంజక పాలనను కొని యాడతారని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో పలు వురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి విద్యార్థి రక్తదాత కావాలి: సజ్జల

తాడేపల్లి జూన్ 15 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రపంచ రక్తదాతలు దినోత్సవం సందర్భంగా నేడు మానవత రక్తదాతల సంస్థ కన్వీనర్ తరివెల అమరనాథ రెడ్డి రచించిన" మేము సైతం రక్తదానం చేస్తాం " ద్వితీయ ముద్రణ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్ర ముఖ్య నలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా సజ్జల రామకృష్ణారెడ్డి అధికార కార్యాలయంలో ఆవిష్కరించబడినది. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి ప్రసంగిస్తూ రక్తదానం సామాజిక బాధ్యతగా నిర్వహించాలని విద్యార్థి దశ నుండే ప్రతి విద్యార్థి రక్తదానం అలవరించుకోవాలని పేర్కొన్నారు. జగనన్న ప్రభుత్వం ఏ విధంగా



అయితే కంటి, పరీక్ష పంటి పరీక్ష ప్రతి విద్యార్థికి నిర్వహిస్తుందో అదే కోవలో ప్రతి విద్యార్థికి రక్త గ్రూపు నిర్ధారించి గుర్తింపు కార్డు ఇచ్చి రక్తదానం పై అవగాహన కల్పించే విధంగా సెమినార్లు నిర్వహించాలని ప్రతి కళాశాలలో ప్రతి ఏటా తప్పనిసరిగా రెండు స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని ఇదివరకే ఉన్నత విద్యా మండలి కళాశాలలకు ఒక దశాదిశా నిర్దేశించినరని చెప్పారు. భవిష్యత్తులో రక్తం కొరత లేకుండా ఒక రక్త దాన క్యాలెండర్ ని రూపొందించి అన్నివేళలా అన్ని గ్రూపులు ప్రజలకు అందుబాటులో 24/7 ఉండే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి వైద్య ఆరోగ్యశాఖకు ఇదివరలోనే ఆదేశాలు జారీ చేశారన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి జగనన్న గోరుముద్ద ద్వారా చిన్న వయసులో నుండే సూక్ష్మ పోషకాలను అందించి రక్తహీనత లేని ఆంధ్రప్రదేశ్ గా ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తుందని ఆయన కొనియాడారు. మరోవక్త మానవత కో-కన్వీనర్ సలీం మాలిక్ ప్రసంగిస్తూ. భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక రోల్ మోడల్ గా రక్తదాన కార్యక్రమాన్ని ఒక ఉద్యమ రూపంలో జగనన్న ప్రభుత్వం చేపడుతున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోవు రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఆధార్ కార్డు లోనే రక్త గ్రూపు సూచిక ఉండేటట్లు చర్యలు తీసుకోవాలనిఆయన కోరారు. మరో వక్త గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల వైద్యులు బి. జానీ ప్రమాదవశాత్తు జరిగే సంఘటనలకు అరుదైన రక్త గ్రూపులో కలిగిన వారు పాము నిరంతరం తిరిగారు రహదారుల దగ్గర్లో ఉండే పీహెచ్సీల్లో తమ తమ సమాచారాల అందించి ఉంచాలని వారికి అవసరం ఉన్న ఇతరులకు అవసరం ఉన్న ఆ సందర్భంలో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పి. రత్నాకర్ ఎన్నారై అఫైర్స్ అమెరికా,5 ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త కుమారునికి ఎన్టీఆర్ స్కూల్లో అవకాశం



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 15 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట పట్టణంలోని స్థానిక 25 వ వార్డు పెద్ద చెరువు చెందిన పచ్చవ హేమంత్ కి ఎన్టీఆర్ మోడల్ స్కూల్ లో అడ్మిషన్ లభించింది.ఎన్టీఆర్ మోడల్ స్కూల్ లో అడ్మిషన్ పొందడానికి అన్ని విధాలగా సహకరించిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబును విద్యార్థి కుటుంబ సభ్యులతో కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ.......కర్తవ్యా దీక్షతో కార్యకర్త సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుందన్నారు.దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం,కార్యకర్తల సంక్షేమ నీది,రక్తదాన శిబిరాలు,కార్యకర్తల పిల్లలకు నాణ్యమైన విద్య కోసం తెలుగుదేశం పార్టీ అహర్నిశల కృషి చేస్తుందన్నారు.నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమం కోసం చేసే కష్టం ఏ రాజకీయ పార్టీ నాయకుడు చేయలేదని కొనియాడారు.విద్యతోటే సంస్థ రుగ్మతలు రూపుమాపబడతాయని మిగతా రాజకీయ పార్టీలా కార్యకర్త అంటే కేవలం జెండా మోసే కూలీలుగా కాకుండా కుటుంబ సభ్యులా విద్య,వైద్యం అన్ని సౌకర్యాలు కల్పిస్తూ తెలుగుదేశం పార్టీ చేసే సేవ ఏ రాజకీయ పార్టీ చేయలేదన్నారు.ఎన్టీఆర్ మోడల్ స్కూల్లో విద్యను అభ్యసించిన ఎందరో నేడు ఐటి దిగ్గజాలుగా ఐటీ రంగాన్ని ఏలుతున్నారని డా??చదలవాడ గుర్తు చేశారు.ఎన్టీఆర్ మోడల్ స్కూల్ లో అవకాశం కల్పించిన పార్టీకి,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థికి డా.చదలవాడ సూచించారు.ఈ తల్లిదండ్రులతో పాటు,క్లస్టర్ ఇంచార్జ్ కావూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి మంచి చదువు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి:ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట .జూన్ 15 (ప్రజాపాలన ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పదో తరగతి, ఇంటర్ పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు "జగనన్న ఆణిముత్యాల" పేరుతో సత్కరించి, బహుమతులు అందజేసిన - నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాన్ రెడ్డి .జగనన్న ఆణిముత్యాలు పథకం నరసరావుపేట నియోజకవర్గ స్థాయి కార్యక్రమం గురువారం పట్టణంలోని మునిసిపల్ హైస్కూల్ ప్రాంగణంలో గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని. నియోజకవర్గ స్థాయిలో ఇంటర్, పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారాలు, నగదు పారితోషికాలు అందజేశారు.ఏపీలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు జగన్ సర్కార్ ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకుని 2022%--%23లో టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు 'జగనన్న ఆణిముత్యాలు' పేరుతో ప్రభుత్వం సత్కరించనుంది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అధికారుల సమక్షంలో ఈ వేడుక నిర్వహిస్తున్నారు.

పదవ తరగతిలో ఉత్తమ విద్యార్థుల్లో వివరాలు:-

మునిసిపల్ గర్ల్స్ హై స్కూల్ నందు ఇద్దరు విద్యార్థులు..

షేక్ తస్లీమా కౌసర్ 600/584

కె.నాగ అభయ వరలక్ష్మి 582

శివ కార్తీక్ 580 ఏ.పీ మోడల్ స్కూల్ విప్పర్ల రెడ్డిపాలెం సాధించారు..

ఇంటర్మీడియట్లో:-ఏపీ మోడల్ స్కూల్ విప్పర్ల రెడ్డిపాలెం విద్యార్థులు సాధించిన మార్కులు వివరాలు..

బిఆర్ .శ్రీనిధి (బైపీసీ)గా 972బి

బిఏ.అఖిల (ఎంపీసీ)గా 965బి

బికే .అమృత (సీఈసీ)గా 873బి

నియోజకవర్గ స్థాయిలో పదో తరగతి విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ. 15 వేలు, రెండో బహుమతిగా రూ. 10 వేలు, మూడో బహుమతిగా రూ. 5 వేలు చొప్పున నగదు బహుమతి అందజేస్తారు, ఇంటర్లో గ్రూప్ టాపర్కు రూ. 15 వేలు చొప్పున ఇస్తారు. విద్యార్థులకు నగదు పురస్కారం, మెడల్, మెరిట్ సర్టిఫికెట్, పాఠశాలకు మెమెంటోతో పాటు ఆ స్కూల్ ప్రధానోపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను కూడా సత్కరిస్తారు... ఒక్కో మేనేజ్మెంట్ పరిధిలోని సంస్థల్లో పదో తరగతిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను "జగనన్న ఆణిముత్యాలు" పేరుతో ప్రభుత్వం సత్కరించారు.ఇలా నియోజకవర్గ స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో, ప్రభుత్వ పాఠశాలలో వివిధ జూనియర్ కాలేజీల్లోని గ్రూపుల్లో (ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ/ఎంఈసీ) గ్రూపుల వారీగా అత్యధిక మార్కులు సాధించి విద్యార్థిని విద్యార్థులకు గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాన్ రెడ్డి విద్యాశాఖ అధికారులతో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డ్ ఇంచార్జ్, పల్నాడు జిల్లా డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శామ్యూల్ , డిస్టిక్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నీలావతి దేవి , డిప్యూటీ డిఈఓ వేణు , నరసరావుపేట మండలం ఎం డి ఓ , డీఈవో, మున్సిపల్ బాయ్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ , పలువురు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మరొకరి ప్రాణదానం.. జనసేన అర్కె



గుడివాడ : అత్యవసర పరిస్థితిలో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడి మానవత్వాన్ని చాటలని జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అన్నారు. గురువారం ప్రభుత్వ ఏరియా అసుపత్రిలో నిండు గర్భినికి రక్తం అవసరం కావడంతో జనసేన నాయకుడు ఆర్కె రక్తదానం చేసి తల్లి బిడ్డ ప్రాణలను కాపాడడం జరిగిందని అసుపత్రి వైదులు తెలిపారు. ఈ సందర్భంగా అర్కె మాట్లాడుతూ రక్తం ఎన్నిసార్లు అందజేసిన ఎంటు వంటి ప్రమాదం ఉండదన్నారు. నేటికి 55 సార్లు రక్తం అందిచడం నాకు ఎంతో అనందాన్ని ఇచ్చిందన్నారు. మెగాస్టార్ చిరంజీవి స్పూర్తితో నేను ఇప్పటి వరకు అనేక మందికి రక్తం అందిచడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి మరొకరి ప్రాణదానం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, దివిలి సురేష్, చరణ్తేజ్, ఘంట అంజి, పందిళ్ళ శీను, చరణ్, తదితరులు, పాల్గొన్నారు.

## టిడిపి మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్లివిజయానికి కృషి చేయాలి: జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 15: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట టౌన్ 1,2 బూత్ కమిటీ ఇన్చార్జిలు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు వచ్చిన అధికార పార్టీతో పోరాటానికి సిద్ధంగా ఉండాలని అందులో బూత్ కమిటీ కీలక పాత్ర అని అన్నారు. ముందుగా ప్రతి వంద మందికి ఒక ఆడ, ఒక మగ కుటుంబ సాధికార సారధులను నియమించుకోవాలని తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టో కరపత్రాలను ప్రతి ఇంటికి పంపిణీ చేయాలని ఈ ప్రభుత్వంలో అర్హులైన అనేకమందికి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా వారి వద్ద నాయకులు ఉంచుకున్న స్థలాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా పోరాడాలని నెహ్రూ అన్నారు. రేపు టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ నియోజకవర్గానికి నేను చేయబోయే పనులన్నీ కూడా ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు పాండ్రంగి రాంబాబు, కొత్త కొండబాబు బూత్ కమిటీ ఇన్చార్జిలు రీసు రవణ, గొర్రెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో రంగవల్లి నగర్కు మట్టి రోడ్లు

**రాజకీయ నాయకుల చేతకానితనంగా అభివర్ణించిన కర్నాకుల**

జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. :కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం పంచాయతీ రంగవల్లి నగరకు ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం సొంత ఖర్చులతో మట్టి రోడ్లు నిర్మాణం చేపట్టింది.ఈ సందర్భంగా గురువారం నాడు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ లిసుమారు మూడు దశాబ్దాలుగా గూడులేని (ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి)నిరుపేదలు పూరి గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారులి. ఈ నివాసం ఉంటున్న వారికి రోడ్లు, డ్రైనేజీలు ,మరుగుదొడ్లు, మంచినీరు ,మొదలైన మౌలిక వసతులు



కల్పించాలని పలుమార్లు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులకు లిఅలాగే సర్పంచ్,ఎమ్మెల్యే, ఎంపీ, మొదలైన రాజకీయ నాయకులకు విన్నవించుకున్న గాని ఫలితం శూన్యంలి. రాజకీయ నాయకులు ప్రజల ఓట్ల కోసం ఈ రంగవల్లి నగర్కు వచ్చి ఓట్లు వేయించుకుంటున్నారు అని అన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ఈ రంగవల్లి నగరు వర్షం నీరుకి మునిగిపోయి నీరు బయటకు వెళ్లే దారి లేక రోడ్లన్నీ మురుగునీరుతో అధ్వానంగా తయారవుతుంది. ఇలా ఉండడం వల్ల ఇళ్లల్లోంచి బయటికి రావడానికి కూడా చాలా ఇబ్బందులు గురవుతున్నారని ఆయన తెలిపారు. లిఈ విషయంలో రాజకీయ నాయకులు చేతకానితనంగా ఆయన అభివర్ణించారు.లిలిఅందుకనే పేదవారు బాధలు చూసి ఈ సమస్యను ఎలాగైనా పరిష్కరించాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర శాఖ,జిల్లా శాఖ నిర్ణయం మేరకు రైతు కూలీ సంఘం సొంత ఖర్చులతో రోడ్లు నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు.లిఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రమేష్,సహాయ కార్యదర్శి కే. సతీష్, రంపచోడవరం డివిజన్ నాయకులు సురేష్, రంగవల్లి నగర్ నాయకులు డాన్ శీను, సోమరాజు ,మహిళా సంఘం నాయకులు లక్ష్మి ,దేవి తదితరులు పాల్గొన్నారు.

## పాకాల సీఐగా ఓబులేసు



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ప్రజాపాలన న్యూస్: పాకాల సీఐగా ఓబులేసు గురువారం బాధ్యతలు స్వీకరించారు ఆయన బదిలీపై చంద్రగిరి నుంచి పాకాల కు వచ్చారు పాకాల మండలంలో ప్రజలను ఇబ్బంది పెట్టేనా ఎలాంటి సంఘటనలు జరగకుండా చూస్తానని చెప్పారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న పోలీస్ స్టేషన్ వచ్చి కంప్లైంట్ ఇవ్వచ్చు అన్నారు. బాధ్యతలు స్వీకరించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.

# సంక్షేమ సారథి చంద్రన్న రావాలి ..మళ్లీ సీఎంగా చంద్రన్నను చూడాలి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 15 (ప్రజాపాలన ప్రతినిధి)సంక్షేమ సారథి చంద్రన్న రావాలి మళ్లీ సీఎంగా ఆంధ్రప్రదేశ్ కు చంద్రన్న చూడాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి అన్నారు. ఈరోజు పల్నాడు జిల్లా నరసరావుపేట రావిపాడు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో రెండో రోజు జరుగు కార్యక్రమాలో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో పథకాలను వివరించుకుంటూ ఇంటింటికి డా.చదలవాడ ప్రచార యాత్ర లో అక్కడ ప్రజలు డా.చదలవాడకు ఘన స్వాగతం పలికారు..రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా అధికారం ప్రతినిధి మానుకొండ జాహ్నవి విలేకరు సమావేశంలో మాట్లాడుతూ సైకో పోవాలి సైకిల్ రావాలి అనే శ్లోకంతో సంక్షేమ సారథి చంద్రన్న రావాలంటూ కార్యకర్తల నినాదాలు పలికారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వనన్నారు .మరియు ప్రతి ఇంట్లో 18 సంవత్సరాల దాటిన వారికి 1500 రూపాయలు చొప్పున మన అకౌంట్లో వేయబడును ఇంటింటికీ మంచినీటి కొళాయి ఏర్పాటు చేయబడును మరియు ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి అమ్మబడి వెయ్యబడును. అందుకని ప్రజలు ఒక్కసారి గుర్తుంచుకోవాలి మరలా ఇంటికి పెద్ద కొడుకు గా చంద్రబాబు రావాలని ప్రజలు కోరుకుంటున్నార ని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు,రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు పూదోట సునీల్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ తదితరులు పాల్గొన్నారు.

## సడెన్‌గా చంచల్‌గూడ జైలుకు వైఎస్ అవినాశ్ రెడ్డి..

హైదరాబాద్: మాజీ మంత్రి, సీఎం జగన్ బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో వైఎస్ భాస్కర్ రెడ్డి అరెస్టయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న భాస్కర్ రెడ్డిని ఆయన కొడుకు, కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి కలిశారు. ఇటీవల భాస్కర్ రెడ్డి అస్వస్థతకు గురైన నేపథ్యంలో పరామర్శించారు. తండ్రి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ములాఖత్‌లో భాగంగా తండ్రిని కలిసేందుకు అవినాశ్ రెడ్డికి జైలు అధికారులు అనుమతి ఇచ్చారు. కాగా ఇదే కేసులో అవినాశ్ రెడ్డి కూడా విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలుమార్లు సీబీఐ విచారణకు హాజరయిన విషయాలు తెలిసినవే.

## విద్యుత్ ఛార్జీల పేరుతో ప్రభుత్వం పేదలను దోపిడీ చేస్తుంది: కృష్ణా జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు పెదపూడి ఆనంద్




విజయవాడ: ప్రజాపాలన ప్రతినిధి: ట్రూ ఆప్ ఛార్జీలు,సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రభుత్వం పేదలను దోపిడీ చేస్తుందని, గతంలో చంద్రబాబు నాయుడు హయాంలో ఐదు సంవత్సరాల పాటు ఒక్క రూపాయి విద్యుత్ ఛార్జీలు పెంచకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేస్తే వైసీపీ ప్రభుత్వం చేతకాక ప్రజలపై విద్యుత్ చార్జీల భారాన్ని మోపుతుందని ఆరోపించారు. ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ అంతించలేని ప్రభుత్వం ఎప్పుడు పోతుందా? అని ప్రజలు ఎదురుచూస్తున్నారని, రూ. 200 నుంచి రూ. 300 లోపు విద్యుత్ బిల్లులు చెల్లించే అనేక మంది పేదలు నేడు రూ. 1000లకు పైగా విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి వస్తుందని, వైసీపీ ప్రభుత్వంలో సామాన్యుడికి ఫ్యాన్ వేసుకునే సౌకర్యం కూడా లేకుండా పోయిందని ఆనంద్ ఆందోళన వ్యక్తం చేశారు.

## రాధా పాఠశాల పై వేంటనే చర్యలు తీసుకోవాలి




రాప్తాడు ప్రజాపాలన ప్రతినిధి: రాప్తాడు (మం) ఎస్కే యూనివర్సిటీ దగ్గర ఉన్నటు వంటి రాధా ప్రైవేట్ విద్యాసంస్థపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏ.ఐ.ఎస్ఏ నాయకులు మంజునాథ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గవర్నమెంట్ నిర్ణయించిన పీజు కాకుండా సొంత నిర్ణయాలలో లక్షల ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు తల్లిదండ్రుల పట్ల స్కూల్ యాజమాన్యం ఇష్టానుసారంగా ప్రవర్తిస్తూ విద్యార్థి తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇందులో వసతులు లేకపోవడం తరగతి గదులు సరిగా లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. అయినా కూడా అక్కడున్న పాఠశాల సిబ్బంది చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. అని అన్నారు. అదేవిధంగా దానితో పాటుగా వర్షం ఎక్కువ పడినప్పుడు పెద్ద వంక ను ఆనుకొని ఉండడం వల్ల వర్షం పడినప్పుడు నీళ్లు మొత్తం స్కూల్ లోకి నీరు వస్తాయి, ఇది చూసి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అంతే కాకుండా విద్యార్థులకు ఏంట్రెంన్స్ టేస్ట్ లు నిర్వహించి విద్యార్థుల ను స్కూల్ నందు చేర్పించుకోవడం జరుగుతున్నది కనుక దానిపై అధికారులు స్పందించి ఆ స్కూలను పర్యవేక్షించి ఆ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ ద్వారా పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నవీన్,మదన్, ముఖేష్ పాల్గొన్నారు.

## రాఘవయ్య జన్మదినాన సంఘ్ అన్న వితరణ.



తిరుపతి ప్రజాపాలన ప్రతినిధి: ఎన్.ఎఫ్.ఐ.ఆర్ జనరల్ సెక్రటరీ డా.మర్రి రాఘవయ్య గారి 88వ జన్మదినాన్ని పురష్కరించుకుని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సి.ఆర్.యస్ బ్రాంచ్ మాజీ చైర్మన్ శ్రీ అంజి బాబు ఆధ్వర్యంలో తిరుపతి నందు గల శ్రీ కాశీ అన్నపూర్ణ దివ్య క్షేత్రం నందు గల నిత్యాన్నదాన సమాజం వద్ద అన్న వితరణ కార్యక్రామాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ అంజిబాబు మాట్లాడుతూ నిరంతరం కార్మికుల పక్షాన నిలబడి గల్లీ నుంచి ఢిల్లీ వరకూ తన వాణి వినిపిస్తూ కార్మిక సమస్యల పరిష్కారానికై పట్టు వదలని విక్రమార్కుడిలా కృషి చేస్తూ విజయం సాదిస్తున్న రాఘవయ్య గారికి ధన్యవాదాలు తెలియజెసరు కార్మికుల కోసం నిరంతరం శ్రమిస్తున్న రాఘవయ్య గారిని అలాగే వారి కుటుంబాన్ని శ్రీ వెంకటేశ్వర స్వామి ఎల్లవేళలా కాపాడాలని కోరుకుంటూ అంజిబాబు స్వామిని ప్రార్థించారు.

## కంపటి అనిల్ జన్మదిన వేడుకలు




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నక్షత్ర AR ఇన్ఫ్రా హెయిట్స్ చైర్మన్ ప్రముఖ వ్యాపార వేత్త కంపటి అనిల్ గారి జన్మదిన వేడుకలు అమ్మపరివార్ ఆశ్రమం ఘనంగా నిర్వహించడంముఖ్య అతిధులు గా 12 వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ గారు మరియు 32 వ డివిజన్ కార్పొరేటర్ అయిత శివ కుమార్ గారు హాజరు అయ్యారు నక్షత్ర వెంచర్స్ చైర్మన్ అనిల్ గారి జన్మదిన వేడుకలు అమ్మ పరివార్ ఆశ్రమం లో రాగుల కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందిబొడ్డు రవీందర్ గారు మాట్లాడుతూ అనిల్ గారు నక్షత్ర వెంచర్స్ ద్వారా ఉత్తర తెలంగాణా లోనే తక్కువ సమయం లోనే మంచి పేరు తెచ్చుకొని వేల మంది కస్టమర్స్ దగ్గర నమ్మకం పొంది, విజయవంతం గా దూసుకుపోతు,300 మందికి ఉపాధి కలిపించి వారి కుటుంబం లో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అండగా ఉంటూ ఆలయ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవ కార్యక్రమలు నిర్వహిస్తున్నారుఈ సందర్భంగా దేవుడు వారికీ ఆశీస్సులు ఉండాలి అని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసారుఆశ్రమం లోని చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి చిన్నారులకు పండ్లు పంపిణీ చేసి ఆశ్రమానికి రాగుల కిరణ్ 25కేజీ ల రైస్ బ్యాగ్ మరియు దరిపెల్లి శ్రీకాంత్ 25కేజీ ల రైస్ బ్యాగ్ లు అనిల్ గారి పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమం నికి అందించారుఅలాగే 32 డివిజన్ లోని నిరుపేద కుటుంబనికి 25కేజీ ల రైస్ బ్యాగ్ అందించి మానవత్వం చాటారురాగుల కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో ఆలయ ఫౌండేషన్ సభ్యులు, నక్షత్ర వెంచర్స్

# యువతరానికి దారి దీపం శ్రీ శ్రీ

## 40వ వర్ధంతి సందర్భంగా పలువురు నివాళులు



కడప ప్రజాపాలన ప్రతినిధి: మహాకవి శ్రీ శ్రీ 40 వ వర్ధంతి పురస్కరించుకుని వామపక్ష పార్టీల రచయితలు సాహిత్య కళా సంఘాల అధ్వర్యంలో గురువారం స్థానిక తుమ్మల పల్లి కళాక్షేత్రం ఆవరణలో ఉన్న శ్రీ శ్రీ విగ్రహం వద్ద సంస్మరణ నివాళి సభ నిర్వహించారు. తొలుత శ్రీ శ్రీ విగ్రహానికి అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పర్తి రాంబాబు సాహితీ వేత్త విశ్వేశ్వరరావు లు ఎర్ర జెండా ఉంచి నివాళులు అర్పించారు. రాంబాబు మాట్లాడుతూ యువతరానికి నిరంతర దారీ దీపం శ్రీ శ్రీ అని తెలుగు కవిత్వం పరిశీలిస్తే మూడు కెరటాలు ఆయా కాలాలలోనియువతరానికి జవజీవాలు ఇచ్చాయనే విషయం అర్థం అవుతోందని భావ కవిత్వం ఆధునిక కవిత్వం, విప్లవ కవిత్వం అని వీటిలో గురజాడ, రాయప్రోలు, దేవులపల్లి లు మొదటి రెండిటికీ నాయకత్వం వహిస్తే శ్రీ శ్రీ చివరి రెండు ప్రక్రియల్లో ఆధిపత్యం వహించి దాదాపుగా అర్థ శతాబ్దికి పైగా యువతకు ఆరాధ్య దైవం అయ్యాడని గుర్తు చేశారు. నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి అంటూ ప్రాచీన కవిత్వం పై జయభేరి మ్రోగించి, ఎముకలు కుళ్ళిన వయస్సు మళ్ళిన సోమరులారా రారండి అంటూ యువశక్తికి ఉత్తేజకరమైన మార్చింగ్ బ్యాండ్ ను వినిపించాడని అన్నారు. అయన స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు సాంస్కృతిక పునరుజ్జీవనానికి పదును పెట్టాలని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ నేటి యువతరానికి అమరుల పోరాటసూర్తి, రచయితల స్ఫూర్తి తెలియకుండా పాఠ్య పుస్తకాలు మార్చివేస్తూ ఉన్నారని అవేదన వ్యక్తం చేశారు. అమరులు గజ్జెల మల్లారెడ్డి,రాచమల్లు రామచంద్రా రెడ్డి, కేతు విశ్వనాథ రెడ్డి వంటి వాళ్ళు కడప జిల్లా నుండి వచ్చిన వారే నని గుర్తు చేశారు. అరసం ఎన్ టి ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుచూరి అజయ్ కుమార్ అధ్యక్షత వహించగా జన సాహితి కార్యదర్శి దివి కుమార్, సాహితీ స్రవంతి కార్యదర్శి సత్యరంజన్, శ్రీ శ్రీ సాహిత్య నిధి కన్వీనర్ సింగంపల్లి అశోక్ కుమార్ లు మాట్లాడుతూ సామాజిక, ప్రకృతి అంశాలే పైనే కాకుండా జాతీయ అంతర్జాతీయ సమస్యలు మీద తన కలం గళం విప్పారని మరొక వందేళ్లు గడిచినా శ్రీ శ్రీ సాహిత్యం సజీవం అని అన్నారు. ఏపి ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు పి చంద్రా నాయక్, కోశాధికారి అర్ పిచ్చయ్య లు శ్రీ శ్రీ పాటలు కవిత్వం వినిపించారు. ఆంధ్రా ఆర్ట్స్ అకాడెమీ అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు, జాషువా సంస్కృతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణ,అరసం జిల్లా కార్యదర్శి వోతు కూరి అరుణ కుమార్ విరసం రాష్ట్ర నాయకులు అరసవిల్లి కృష్ణ, సత్యజి,విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కోశాధికారి మందగళ్ళ సాయి కుమార్, యువజన సమాఖ్య నాయకులు లంకె సాయి కుమార్ వివిధ సంఘాల ప్రతినిధులు శమంతకమణి, యు వి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌కు చెప్పులు చూపించి వార్నింగ్ ఇచ్చిన మాజీ మంత్రి పేర్ని నాని..




మచిలీపట్నం,ప్రజాపాలన ప్రతినిధి: జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని. “నువ్వు ఒక్క చెప్పు చూపిస్తే… నేను రెండు చెప్పులు చూపిస్తా…మాకు లేవా చెప్పులు” అంటూ పేర్ని నాని ఘాటుగా రియాక్ట్ అయ్యారు. ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. నిన్న కత్తిపూడిలో.. వారాహి యాత్ర చేపట్టి… వాహనం పై నుంచి ప్రసంగించిన పవన్ కళ్యాణ్… ఆ సందర్భంగా… వైసీపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ… గంటకు పైగా ప్రసంగించారు. ఆ వ్యాఖ్యలకు తాజాగా మంత్రి పేర్ని నానీ కౌంటర్స్ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ గత వీడియోలను ప్లే చేసిన పేర్ని నానీ.. వాటిలో ఆయన మాట్లాడిన మాటలకూ… నిన్న చేసిన ప్రసంగానికీ పోలిక చూపిస్తూ… మాటల్లో ఎంత తేడా ఉందో గుర్తించాలని కోరారు. పవన్ కళ్యాణ్ పరిస్థితులకు అనుగుణంగా తన కులాన్ని మార్చేస్తారనీ… తగిన ఓట్లు వచ్చే ఛాన్స్ లేకపోయినా… సీఎం అయిపోవాలని కలలు కంటున్నారని విమర్శలు చేశారు. అన్నీ తప్పుడు మాటలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తున్నారని పేర్ని నానీ మండిపడ్డారు..పవన్ కళ్యాణ్ గత వీడియోలను ప్లే చేసిన పేర్ని నానీ.. వాటిలో ఆయన మాట్లాడిన మాటలకూ… నిన్న చేసిన ప్రసంగానికీ పోలిక చూపిస్తూ… మాటల్లో ఎంత తేడా ఉందో గుర్తించాలని కోరారు. పవన్ కళ్యాణ్ పరిస్థితులకు అనుగుణంగా తన కులాన్ని మార్చేస్తారనీ… తగిన ఓట్లు వచ్చే ఛాన్స్ లేకపోయినా… సీఎం అయిపోవాలని కలలు కంటున్నారని విమర్శలు చేశారు. అన్నీ తప్పుడు మాటలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తున్నారని పేర్ని నానీ మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ ఎప్పుడు ప్రసంగించినా… కచ్చితంగా వైసీపీ నేతల నుంచి కౌంటర్స్ రావడం కామన్. ఇప్పుడు పేర్ని నానీ కూడా అదే స్థాయిలో విరుచుకుపడ్డారు. అయితే ఆయన.. ఓ అడుగు ముందుకు వేసి ప్రెస్ మీట్‌లో 2 చెప్పులూ తీసి మరీ చూపిస్తూ వాయిస్తానని వార్నింగ్ ఇవ్వడం రాజకీయ ఉద్రిక్త పరిస్థితిని వెల్లడిస్తోంది.

## ఉదయగిరి నియోజకవర్గ ప్రజల కలల కల్పతరువు కాకర్ల సురేష్




ఉదయగిరి :ప్రజాపాలన ప్రతినిధి: ఉదయగిరి నియోజకవర్గం లో ని పేద ప్రజల కొరకు కాకర్ల సురేష్ ఏర్పాటు చేసిన సంజీవనీ ఆరోగ్య రథం,అన్న క్యాంటీన్,మజ్జిగ చలివేంద్రములు,నియోజకవర్గం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నేడు 25వ రోజు సంజీవని ఆరోగ్య రథం ఉదయగిరి నియోజకవర్గం జలదంకి మండలం బ్రాహ్మణకాక లైబ్రరీ వద్దకు వచ్చి అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్థులకు ఉచితముగా వైద్య పరీక్షలు చేయడంతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీతో కూడిన వైద్య సేవలందించడం జరిగినది. 159 మంది గ్రామస్థులు డాక్టర్ను వివిధ ఆరోగ్య సమస్యలతో సంప్రదించారు. మరియు 121 మంది కంటి చూపు సమస్యలకు చికిత్స తీసుకున్నారు. వీరందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది47వ రోజు అన్న క్యాంటీన్ ద్వారా 610 మందికి భోజన సదుపాయం కల్పించారు. 65వ రోజు చలివేంద్రం ద్వారా 785 మంది తమ దాహమును తీర్చుకొన్నారు.

## తరుముకొస్తున్న బిపోర్‌జాయ్.. ఆలయాలు, ఆఫీసులు మూసివేత..!



అహ్మదాబాద్: ప్రజాపాలన ప్రతినిధి: బిపోర్ జాయ్ తుపాను ముంచుకొస్తోంది. అత్యంత భీకరంగా మారిన బిపోర్ జాయ్ గురువారం సాయంత్రం నాలుగు గంటల తర్వాత తీరాన్ని దాటనుంది..కచ్ సమీపంలోని మాండ్వి–పాక్‌లోని జఖౌ మధ్య తీరం దాటుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. తుపాను తీరం దాటేవేళ గంటకు 150 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీయనున్నాయని హెచ్చరించింది. దాంతో గుజరాత్‌లోని పలు ప్రాంతాల్లో నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురువనున్నాయి. ఇక సౌరాష్ట్ర, కచ్ తీరాల్లో సాయంత్రం వరకు సముద్రం కల్లోలంగా ఉండనుంది..అరేబియా సముద్రంలో ఏర్పడిన వాటిలో ఎక్కువ కాలం కొనసాగనున్న తుపానుగా బిపోర్‌జాయ్ నిలవనుంది. జూన్ ఆరు ఇది ఏర్పడింది. తీరాన్ని తాకిన తర్వాత కూడా ఇది మరికొన్ని రోజులు ఉనికిలో ఉంటుంది. ఇక తుపాను తీవ్రతను దృష్టిలో ఉంచుకొని సమీప ప్రాంతాల్లో 144 సెక్షన్‌లో అమల్లో ఉంచారు. ఆలయాలు, కార్యాలయాలు, పాఠశాలలు మూసివేశారు. తీర ప్రాంతాల్లో హై అలర్ట్ ప్రకటించారు..

## రక్తదాతలు “ప్రాణ దాతలు “

**జిల్లా అదనపు ఆరోగ్య వైద్య శాఖ అధికారిణి డా అనూరాధ**



శ్రీకాకుళంప్రజాపాలన ప్రతినిధి: ప్రపంచ రక్త దాతల వారోత్సవాల్లో భాగంగా న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ భవనంలో నిస్వార్థ సేవకులైన పలు ఎంజీవో ప్రతినిధులకు, పలు మార్లు రక్తదానం చేసిన రక్తదాతలకు జిల్లా అదనపు ఆరోగ్య వైద్య శాఖ అధికారిణి డా అనూరాధ గారి చేతులు మీదగా ఘన సత్కారం చేశారు, ఈ కార్యక్రమంలో న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ మేనేజర్ డా టి మణికంఠ, డా మంత్రి వెంకటస్వామి, సిక్కోలు యువశక్తి ఫౌండర్ డా గీతా శ్రీకాంత్, రోటరీ జైశ్రీరామ్, ఎన్టీఆర్ మాస్ డేవిడ్, సురేంద్ర, శ్రీ శ్రీ ఫౌండేషన్ శ్రీకాంత్, జేసీఐ గ్రీన్ సిటీ మణిశర్మ, ధర్మశాస్త్ర ట్రస్ట్ సంతోష్, ప్రశాంత్, ప్రతాప్, హరి, డాడీ హెల్పింగ్ హాండ్స్ ప్రభాస్ సూర్య, విజయ్, ఆపద్బాధవ చంద్రశేఖర్, మదర్ లవ్ సుప్రజ, జిల్ ఫౌండేషన్ సత్యసాయి, డా ప్రియాంక, అల్లు అర్జున్ ఫ్యాన్స్ నవీన్, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగేశ్వరరావు, కీలారి వెంకటరమణ, డ్రగ్ అసోసియేషన్ కరుణాకర గుప్తా, మణికంఠ, రవి సహు, సిక్కోలు చేయూత మల్లేశ్వరరావు, రమేష్, లకు సత్కరించారు. భావితరాలకు రక్త దానం పై అవగాహన కల్పించే దిశగా ప్రయాణం చేయాలని, రక్త కొరత లేని సమాజాన్ని నిర్మించడమే యునైటెడ్ ఎంజీవో లు లక్ష్యంగా భావిస్తున్నందుకు ఆనందంగా ఉందని జిల్లా అదనపు వైద్య ఆరోగ్య అధికారిణి డా అనూరాధ పేర్కొన్నారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటకు కృషి చేసుకున్నఅందరికీ న్యూ శ్రీకాకుళంబ్లడ్‌బ్యాంక్‌మేనేజర్‌డా. టి. మణికంఠ ధన్యవాదాలు తెలిపారు.


## పోరాట విప్లవ వీరుడు చేగువేరా

**ఏ.ఐ.ఎస్.ఏ నాయకులు మంజునాథ్.**
**ఎన్నో ఉద్యమాలకు ఊపిరిలూదాడు. చేగువేరా**
**బానిస సంకెళ్ళను విడిపించిన ధీరుడు చేగువేరా**
**నెత్తుటి రంగుతోనే ఎరుపు జెండా ఎగర వెయ్యమన్న విప్లవయోధుడు**
**చేగువేరా జయంతి సందర్భంగా అందుకో ఇదే మా ఎర్రని వందనాలు**
**అతడో విప్లవ వీరుడు ఆశయ యోధుడు చేగువేరా**




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: ప్రపంచంలో విప్లవ ధ్రువతార, అమెరికా సామ్రాజ వాదానికి సింహ స్వప్నం, ఫ్యాషన్ కాదు పోరాటాలకు స్ఫూర్తి దాత కామ్రేడ్ చేగువేరా 95వ జయంతి సందర్భంగా స్థానిక రాప్తాడు మండలంలో చేగువేరా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన ఏ.ఐ.ఎస్.ఏ నాయకులు మంజునాథ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ : అర్జెంటీనాలో ఓ మధ్యతరగతి కుటుంబంలో 1928 జూన్ 14న చే గువేరా జన్మించారు. వృత్తిపరంగా డాక్టర్ అయినా చే గువేరా 33 ఏళ్ల వయసులో క్యూబా పరిశ్రమల శాఖ మంత్రి అయ్యారు. ఆ తర్వాత విప్లవాన్ని విస్తరించేందుకు ఆయన ఆ పదవిని వదులుకున్నారు. అర్జెంటీనా రాజధాని బ్యూనెస్ అయిరెస్ కళాశాలలో డాక్టర్ చదువు పూర్తి చేసిన చే గువేరా సుఖంగా జీవితం గడపాలని అనుకున్నారు. కానీ తమ చుట్టూ పెరుగుతున్న పేదరికం జరుగుతున్న దోపిడీలను చూసి చలించిపోయి పోరాట మార్గాన్ని ఎంచుకున్నారు. ఆ తర్వాత దక్షిణ అమెరికాలో పెరుగుతున్న సమస్యలకు సాయుధ ఉద్యమమే మార్గమని నమ్మి ఉద్యమాలు నడిపించారు. 1955లో ఆయన తన 27 ఏళ్ల వయసులోనే క్యూబా విప్లవ నాయకుడైన ఫిడెల్ కాస్ట్రోతో కలిశారు. ఆ తర్వాత క్రమంలో పలు ఉద్యమాలతో పాల్గొన్న ఫలితంగా యువ విప్లవకారుడిగా ఆయన పేరు నలు దిశాలా మార్మోగింది. క్యూబా విప్లవం అనంతరం చేగువేరా 31 ఏళ్ల వయసులోనే క్యూబా జాతీయ బ్యాంక్ కు అధ్యక్షుడు అయ్యాడు ఆ తర్వాత క్యూబా పరిశ్రమల మంత్రిగా పనిచేశారు. ప్రపంచవ్యాప్తంగా విప్లవకారుడు గానే చేగువేరా పేరు అందరికీ గుర్తుకొస్తుందని. ఆయన పేరు ఒక ఆశ జ్యోతిగా ఆయన చేసిన పోరాటం తరపున ఆదర్శమని తమ పోరాటానికి స్ఫూర్తి ఆయనని అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్, పవన్, మహేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


## మాజీ ఎమ్మెల్యే మోహన్ కు జన్మదిన శుభాకాంక్షలు



తిరుపతి ప్రజాపాలన ప్రతినిధి: మాజీ శాసన సభ్యులు మోహన్ గారి జన్మదిన సందర్భంగా కాపు సంక్షేమ యువసేన రాష్ట్ర అధ్యక్షులు మరియు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ కలసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మోహన్ గారు నిస్వార్థ రాజకీయ నాయకుడని అవినీతి మరక అంటని వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వి.జగన్నాథం, బెల్లంకొండ సురేష్, రామారావు, మనుబోలు మధుబాబు తదితరులు పాల్గొన్నారు



## కొరటాల శివ కి టీమ్ “దేవర” బర్త్ డే విషెస్!




టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ కొరటాల శివ ప్రస్తుతం యన్ టైగర్ ఎన్టీఆర్ తో దేవర అనే పాన్ ఇండియా మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం నుండి విడుదల అయిన ఫస్ట్ లుక్ కి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. నేడు కొరటాల శివ పుట్టిన రోజు సందర్భంగా మేకర్స్ సరికొత్త పోస్టర్ తో బర్త్ డే విషెస్ తెలిపారు.దేవర చిత్రం అనౌన్స్ మెంట్ తోనే ఎంతో క్రేజ్ ను సొంతం చేసుకుంది. ఈ చిత్రం ను మేకర్స్ ఏప్రిల్ 5, 2024 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రం లో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. సెన్సేషన్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ రవి చందర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

## ఆ తమిళ్ స్టార్ హీరో తో ఏషియన్ కొత్త మల్టీప్లెక్స్



ఏషియన్ సినిమాస్ వాళ్లు కొంత కాలంగా తమ కార్యకలాపాల ను విస్తృతం చేస్తున్నారు. ఇందులో భాగంగానే డిస్ట్రిబ్యూషన్ నుంచి సినిమాల నిర్మాణం వంటివి చేపడుతున్నారు. అలాగే స్టార్ హీరో లతో కలిసి కొత్త మల్టీప్లెక్స్ ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగానే కొన్నేళ్ల క్రితమే సూపర్ స్టార్ మహేశ్ బాబు తో కలిసి AMB సినిమాస్ అనే మల్టీప్లెక్స్ను నిర్మించారు.సూపర్ స్టార్ మహేశ్ బాబు AMB సినిమాస్ బాగా క్లిక్ అవడంతో ఏషియన్ సినిమాస్ సంస్థ పలువురు స్టార్ హీరో లతో కలిసి మరిన్ని థియేటర్లను ఏర్పాటు చేస్తోంది. ఈ క్రమం లోనే ఇప్పటికే మహబూబ్నగర్ లో విజయ్ దేవరకొండ తో కలిసి AVD మల్టీప్లెక్స్ను ఏర్పాటు చేసింది. అలాగే తాజాగా హైదరాబాద్ లోని అమీర్పేట లో అల్లు అర్జున్ భాగస్వామ్యంతో AAA సినిమాస్ స్టార్ట్ చేసింది. సినిమాస్ మల్టీప్లెక్స్ ఓపెనింగ్ ఈవెంట్ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఏషియన్ సునీల్ మీడియా తో మాట్లాడుతూ మరిన్ని అంశాల ను వెల్లడించారు. ఇప్పటికే తమ సంస్థ నుంచి చాలా ప్రాంతాల్లో మల్టీప్లెక్స్ నిర్మాణం జరుగుతుందని వెల్లడించారు. ఇందులో భాగంగానే చెన్నై లోనూ కొన్ని థియేటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన మీడియా కు తెలిపారు.ఇక చెన్నై లో నిర్మిస్తోన్న మల్టీప్లెక్స్కు కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ భాగస్వామిగా ఉన్నారని తాజాగా ఏషియన్ సునీల్ వెల్లడించారు. అంటే.. ఇప్పుడు ఈ లిస్టులో మహేశ్ బాబు విజయ్ దేవరకొండ అల్లు అర్జున్ తర్వాత అతడు కూడా చేరిపోయాడు. ఈ మల్టీప్లెక్స్ కూడా అధునాతన టెక్నాలజీ తో ఏర్పాటు అవుతున్నట్లు చెప్పారు. త్వరలోనే దీన్ని స్టార్ట్ చేస్తామని పేర్కొన్నారు.తాజాగా జరిగిన మీడియా సమావేశం లో సునీల్ను ఓ ప్రతినిధి ‘మీరు వరుసగా హీరో లతో కలిసే మల్టీప్లెక్స్ నిర్మాణం ఎందుకు చేస్తున్నారు’ అని ప్రశ్నించారు. దీనికాయన ‘మేము ఏదీ ప్లాన్ ప్రకారం చేయడం లేదు. అవి అలా జరిగిపోతున్నాయి. మహేశ్ గారి తో మా నాన్న గారు ఏఎంబీ స్టార్ట్ చేశారు. తర్వాత మేము ఇలా కంటిన్యూ చేస్తున్నాము’ అని క్లారిటీ ఇచ్చారు. మొత్తానికి టాలీవుడ్ నుంచి కోలీవుడ్ వరకూ ఏషియన్ విస్తరించిందని చెప్పొచ్చు.

## ఓటిటిలో పాన్ ఇండియా భాషల్లో “అన్నీ మంచి శకునములే”.!




లేటెస్ట్ గా మన టాలీవుడ్ సినిమా దగ్గర వచ్చిన డీసెంట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ చిత్రం “అన్నీ మంచి శకునములే”. యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో సంతోష్ శోభన్ అలాగే మాళవిక నైర్ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రంని లేడీ డైరెక్టర్ నందిని రెడ్డి అయితే దర్శకత్వం వహించారు. ఇక ఈ చిత్రం అయితే థియేట్రికల్ రన్ తర్వాత ఇప్పుడు ఓటిటి లో స్ట్రీమింగ్ కి వచ్చేందుకు సిద్ధం అయ్యింది.మరి ఈ సినిమా తాలూకా ఓటిటి హక్కులు అయితే ప్రముఖ స్ట్రీమింగ్ సంస్థ అమేజాన్ ప్రైమ్ వీడియో వారు సొంతం చేసుకోగా ఇక ఇందులో ఈ చిత్రం ఈ జూన్ 17 నుంచి అయితే స్ట్రీమింగ్ కి సిద్ధం అయ్యింది. పైగా పాన్ ఇండియా భాషల్లో అయితే ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ స్ట్రీమ్ కానుండడం విశేషం.మరి ఈ డేట్ న అయితే ఈ చిత్రం ఒరిజినల్ తెలుగు సహా హిందీ కన్నడ, మలయాళ మరియు తమిళ్ భాషల్లో అయితే స్ట్రీమింగ్ అందుబాటులోకి రానున్నట్టుగా ప్రైమ్ వీడియో వారు కన్ఫర్మ్ చేశారు. ఇక ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతం అందించగా ప్రియాంక దత్ నిర్మాణం వహించారు.


## మన హీరోల సిక్స్ ప్యాక్ అట్టర్ ఫ్లాప్

బాలీవుడ్ హీరోలు సిక్స్ ప్యాక్ లో కనిపించడం అనేది చాలా కామన్ విషయం. ఆరు పదుల వయసు కు చేరువ అయిన బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ కూడా ఎయిట్ ప్యాక్ బ్యాడీ తో పఠాన్ సినిమా లో సర్ ప్రైజ్ చేసిన విషయం తెల్సిందే. ఇంకా పలువురు బాలీవుడ్ హీరోలు కూడా సిక్స్ ప్యాక్ మరియు ఎయిట్ ప్యాక్ బాడీస్ తో కన్నుల విందు చేయడం జరిగింది.ఇక తెలుగు హీరోల్లో కూడా చాలా మంది సిక్స్ ప్యాక్ బాడీ ని ట్రై చేశారు. అయితే సిక్స్ ప్యాక్ బాడీ తో కనిపించిన హీరోల్లో అతి తక్కువ మంది తెలుగు హీరోలు మాత్రమే ఆకట్టుకున్నారు. ఎక్కువ శాతం మంది తెలుగు హీరోలు ప్యాక్ బాడీ తో కనిపించి విమర్శలు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఫేస్ లో గ్లో పోయిందని... ఫిజిక్ సరిగా




లేదంటూ పలువురు పలు రకాలుగా మాట్లాడుకున్నారు.ఇప్పుడు విజయ్ దేవరకొండ కూడా సిక్స్ ప్యాక్ బాడీ తో పరశురామ్ దర్శకత్వంలో కనిపించబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. ఇటీవల ఆ సినిమా లాంఛనంగా ప్రారంభం అయ్యింది. ఆ సందర్భంగా విజయ్ దేవరకొండ ను చూస్తే గతంలో అర్జున్ రెడ్డి.. గీత గోవిందం సినిమాల్లో కనిపించినంత ఆకర్షణీయంగా కనిపించడం లేదు.తాజా సినిమా ఓపెనింగ్ స్టిల్స్ లో విజయ్ దేవరకొండ ఫేస్ లో కల లేకపోవడంతో పాటు నీరసం కూడా కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని... ఇదంతా కూడా సిక్స్ ప్యాక్ బాడీ అవ్వడం వల్లే అనే అభిప్రాయం ను కొందరు నెటిజన్స్ మరియు రౌడీ స్టార్ ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు.హిందీ హీరోలు సిక్స్ ప్యాక్.. ఎయిట్ ప్యాక్ బాడీ తో కనిపిస్తే సెక్సీ గా వావ్ అనిపించేంత అందంగా కనిపిస్తారు. కానీ తెలుగు హీరోల సిక్స్ బాడీస్ మాత్రం అలా ఉండటం లేదని.. వారు సిక్స్ ప్యాక్ బాడీ ని ట్రై చేసిన సమయంలో వారి ఫేస్ లో గ్లో అనేది కనిపించకుండా పోతుంది.. ఆర్టిఫిషియల్ గా అందంను తెచ్చుకున్నట్లుగా ఉంటుందని కొందరు అభిమానులు నెట్టింట చర్చించుకుంటున్నారు.విజయ్ దేవరకొండ మాత్రమే కాకుండా అప్పట్లో ఎన్టీఆర్.. మహేష్ బాబు ఇంకా పలువురు తెలుగు హీరోలు కూడా సిక్స్ ప్యాక్ ట్రై చేశారు. వారు కూడా గ్లో కోల్పోయారు అంటూ అప్పట్లో చర్చ జరిగింది. మొత్తానికి మన హీరోల్లో ఎక్కువ శాతం మంది సిక్స్ ప్యాక్ ప్రయత్నాలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. ముందు ముందు అయినా మన హీరోలు ఫేస్ గ్లో మిస్ అవ్వకుండా సిక్స్ ప్యాక్ ను చూపిస్తారేమో చూడాలి.

## ధనుష్ “కెప్టెన్ మిల్లర్” పై ఇంట్రెస్టింగ్ బజ్.!




కోలీవుడ్ గ్లోబల్ హీరో ధనుష్ హీరోగా ఇపుడు పలు చిత్రాలు చేస్తున్న సంగతి తెలిసిందే. మరి రీసెంట్ గానే మన టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరి తో చేసిన భారీ హిట్ చిత్రం “సార్” తర్వాత ధనుష్ సినిమాలపై మరిన్ని అంచనాలు అయితే నెలకొన్నాయి. ఇక ఈ లైనప్ లో ఉన్న ఓ భారీ చిత్రం “కెప్టెన్ మిల్లర్”. దర్శకుడు అరుణ్ మాతేశ్వర్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై మంచి హైప్ ఉండగా ఇప్పుడు ఓ క్రేజీ బజ్ దీనిపై తెలుస్తుంది. ఈ చిత్రాన్ని మేకర్స్ మొత్తం మూడు భాగాలుగా అయితే తెరకెక్కిస్తున్నారట. అలాగే ఒకో పార్ట్ కూడా ఒకో కాలంలో ఉంటుంది అని తెలుస్తుంది. మరి ఫస్ట్ పార్ట్ 1940టైం లో ఉంటే రెండో పార్ట్ 1990 లలో ఉంటుందట అలాగే ఫైనల్ పార్ట్ ప్రస్తుత కాలంలో ఉంటుంది అని తెలుస్తుంది. మరి ఇది వినడానికి ఇంట్రెస్టింగ్ గానే ఉంది. మరి నిజంగా మూడు భాగాలుగా ఈ సినిమా ఉంటుందో లేదో చూడాలి.

## గుంటూరు కారం.. ఎంత బ్యాలెన్స్ ఉందంటే?



టాలీవుడ్ లో పక్కా కమర్షియల్ చిత్రాల కు కేరాఫ్ అడ్రెస్ గా నిలుస్తూ.. ఎన్నో హిట్లను ఖాతా లో వేసుకుంటూ దూసుకుపోతోన్నాడు సూపర్ స్టార్ మహేశ్ బాబు. ఇలానే ఆ మధ్య వరుస గా హ్యాట్రిక్ విజయాల ను సొంతం చేసుకున్న అతడు.. గత ఏడాది వచ్చిన ‘సర్కారు వారి పాట’తో ఆశించిన సక్సెస్ ను సొంతం చేసుకోలేదు. దీంతో ఈ సారి ఎలాగైనా గట్టిగా కొట్టాలని ఫిక్స్ అయ్యాడు.భారీ హిట్ కొట్టాలన్న కసి తో ఉన్న సూపర్ స్టార్ మహేశ్ బాబు ప్రస్తుతం మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తో కలిసి ‘గుంటూరు కారం’ అనే సినిమా ను చేస్తున్నాడు. ఫుల్ లెంగ్త్ మాస్ ఎంటర్టైనర్ గా రూపొందుతోన్న ఈ చిత్రం పై అంచనాలు భారీ గా ఉన్నాయి. అందుకు తగ్గట్లుగానే దీన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. దీంతో దీని పై హైప్ బాగా పెరిగిపోతోంది.సక్సెస్ ఫుల్ కాంబో లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న ‘గుంటూరు కారం’ సినిమా కు సంబంధించిన రెగ్యూలర్ షూటింగ్ చాలా రోజుల క్రితమే ప్రారంభం అయింది. కానీ మధ్యలో కొన్ని ఆటంకాలు ఎదురు కావడంతో చిత్రీకరణ సజావుగా సాగడం లేదు. దీంతో ఈ ఏడాది రిలీజ్ చేస్తారనుకున్న ఈ చిత్రం వచ్చే సంవత్సరం సంక్రాంతికి వాయిదా పడిపోయిన విషయం తెలిసిందే.వాస్తవానికి ‘గుంటూరు కారం’ మూవీ కి సంబంధించి కొత్త షెడ్యూల్ ను ఈ వారం లో జరపాల ని అనుకున్నారు. కానీ ఆర్టిస్టుల డేట్స్ వర్కౌట్ కాకపోవడంతో దీన్ని వాయిదా వేయాల్సి వచ్చింది. ఇక తాజా సమాచారం ప్రకారం.. ఈ మూవీ కి ఇప్పటి వరకూ జరిగింది కాకుండా.. ఇంకా 78 రోజుల షూటింగ్ బ్యాలెన్స్ ఉందట. ఇదంతా ఏకధాటి గా జరిపేలా చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తున్నట్లు తాజాగా తెలిసింది.బ్యాలెన్స్ ఉన్న ‘గుంటూరు కారం’ మొత్తం టాకీ పార్టు ను భారీ షెడ్యూల్ లోనే ఫినీష్ చేయాలని భావిస్తున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. అందుకు తగ్గట్లుగానే మహేశ్ కూడా ప్రణాళికలు రూపొందిస్తున్నాడని టాక్. ఇక ఈ చిత్రాన్ని రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. ఇందులో పూజా హెగ్డే శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు. దీనికి థమన్ సంగీతం ఇస్తున్నాడు. ఇటీవలే దీని నుంచి వచ్చిన గ్లింప్స్ వీడియో కు రికార్డు స్థాయి లో వ్యూస్ వచ్చాయి.

ఆహ్వానం
మాస్టర్ కీ టీవీ ఛానెల్
MASTER KEY TV
“దేశాభివృద్ధి అంటే అన్ని కులాలు అభివృద్ధి అయినట్లు కాదు”
“కులాలన్ని అభివృద్ధి అయితేనే దేశాభివృద్ధి..”
రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ ప్రస్తుతం మూడు కులాలకు / మూడు పొలిటికల్ పార్టీలకు మీడియాలుగా విడిపోయాయి.ఆయా కులాలకు / పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తున్నాయి.
“మిగిలిన కులాల సమస్యలను పట్టించుకోవడం లేదు”
ప్రతి పౌరుడిని మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. .
ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది
ఈ ఛానెల్ నిర్మాణం లో మీరు కూడా కనీసం 10,000 రూపాయలు అంతకంటే ఎక్కువ విలువ కలిగిన వాటాలను తీసుకొని మద్దతు దారులుగా చేరవలసిందిగా ఆహ్వానిస్తున్నాను. ఈ వాటాలు 2026 పబ్లిక్ ఇష్యూ తర్వాత ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం కలదు.
మన ఛానెల్ ని మనమే నిర్మించుకుందాం..........
పేదల పక్షాన నిలుద్దాం............
రాజ్యాంగాన్ని రక్షించుకుందాం..............
ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం...........
డా.కె. శివ భాగ్యారావు , IRS-vrs
చైర్మన్ మాస్టర్ కీ టీవీ ఛానెల్.
For Details Contact :
9154958315, 7660027683

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com